# మన.. ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం...

B9 NEWS నిజం - మా ఇజం

PUBLISHED FROM: Telangana & Andhrapradesh

సంపుటి : 01 | సంచిక : 276 | బుధవారం | 04-11-2026 | ఎడిటర్ : పులిజ్వాల చంద్రకాంత్ | పేజీలు : 08 | వెల : 05/-









## పేదలను దోచుకుంది బీఆర్ఎస్సే

- వరి వేస్తే ఉరే అన్నది నాటి సర్కారే..
- ప్రజా ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తోంది
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

తొమ్మిదిన్నరేళ్లు రాజ్యాన్ని ఏలి పేదోళ్ల కష్టాలు పట్టించుకోకుండా... ప్రజాధనాన్ని లూటీ చేసింది, ప్రజలను పేదవాళ్లని చేసింది నాటి దొరలేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీలోని 14, 15, 16 వార్డులు, తెల్దారుపల్లి గ్రామంలో రూ.3కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు పెంపు

- నామినేషన్ల చివరి తేదీ వరకు ఓటు నమోదుకు అవకాశం
- 25న పట్టభద్రుల ముసాయిదా ఓటరు జాబితా
- నామినేషన్ల వరకు ఓటు నమోదుకు అవకాశం: సీఈఓ



## తుమ్మిడిహెట్టి చర్చలు వేగవంతం

2

- మహారాష్ట్రతో నిత్యం సంప్రదింపులు జరపాలి
- ముంపు బాధితులకు పరిహారం ఇస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మన ప్రజాపక్షం,హైదరాబాద్

తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై మహారాష్ట్రతో చర్చలను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు ముందుకు సాగేందుకు అవసరమైన అంశాలపై పొరుగు రాష్ట్రంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని స్పష్టం చేశారు. మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూముల పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని, ఇప్పటికే చేసుకున్న ఒప్పందాలు, ఇతర అంశాలకు సంబంధించిన పత్రాలన్నింటినీ ఆ రాష్ట్ర అధికారులకు అందజేయాలని సూచించారు. ముంపు భూములకు తగిన పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకోసం అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో ఉంచుతామని సీఎం వెల్లడించారు. జూబ్లీహిల్స్ నివాసంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. మహారాష్ట్రతో ఇటీవల జరిపిన చర్చల పురోగతి, బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలపై ఆరా తీశారు. ముంపు భూములపై మహారాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సర్వే నిర్వహించుకున్నా తమకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఆ రాష్ట్ర అధికారులు కోరిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తూ, చర్చల్లో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.

**మహారాష్ట్ర సానుకూలత**

గత నెల అక్టోబర్ 26న ముంబైలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మధ్య జరిగిన భేటీతో తుమ్మిడిహెట్టి చర్చలకు కీలక మలుపు లభించింది. తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును గతంలో అంగీకరించిన 148 మీటర్ల నుంచి 152 మీటర్లకు పెంచాలన్న తెలంగాణ ప్రతిపాదనపై



## పేదల కోసం పరితపించే మహారుషి ప్రధాని

- మోదీని రావణుడితో పోల్చిన దుర్మార్గపు సీఎం రేవంత్
- ఫాంహౌస్‌లో మందు సోడా కలిపే సంస్కృతీ మాది కాదు
- కేంద్ర మంత్రి బడి సంజయ్

2

మన ప్రజాపక్షం,నిర్మల్

: దేశం కోసం, ధర్మం కోసం, పేదల కోసం పరితపించే మహారుషి ప్రధాని మోదీ అని, అలాంటి గొప్ప వ్యక్తిని రావణుడితో పోల్చిన దుర్మార్గపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. తమ పార్టీ ఢిల్లీకి మూట లు మోసే పార్టీ కాదని, ఫాంహౌస్‌లో గ్లాసులో మందు, సోడా కలిపే సంస్కృతీ తమది కాదని వ్యాఖ్యానించారు. తమది దేశాన్ని రక్షించే పార్టీ అని అన్నారు. మంగళవారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్

## ఏపీకి అండగా ఉంటాం: అమిత్ షా

సీఎం చంద్రబాబుకు కేంద్ర హోంమంత్రి ఫోన్



2

## ఏసీబీ వలలో మెప్మా ఏడీ..

ఇంట్లో కిలోల కొద్దీ బంగారం, ఆస్తిపత్రాలు గుర్తింపు

- మెప్మా అదనపు డైరెక్టర్ యాదగిరి రావుపై ఏసీబీ కేసు నమోదు
- సోదాల్లో రూ. 4.75 కోట్ల విలువైన అక్రమాస్తులు గుర్తింపు
- ఉప్పల్‌లో GG3 భవనంతో పాటు పలుచోట్ల స్థలాలు, ఫ్లాట్లు
- కిలోల కొద్దీ బంగారం, వెండి, ఖరీదైన కార్లు స్వాధీనం
- హైదరాబాద్ సహా 10 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు

2



మన ప్రజాపక్షం,హైదరాబాద్

పురపాలక ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అదనపు డైరెక్టర్ నల్లగుంట్ల యాదగిరి రావు అక్రమాస్తుల కేసులో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి చిక్కారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలతో ఆయనపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు, జరిపిన సోదాల్లో సుమారు రూ. 4.75 కోట్ల విలువైన



## పంట కోతలను వాయిదా వేసుకోవాలి

2

- తుఫాను ప్రభావం దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలి
- రైతులకు వ్యవసాయ మంత్రి తుమ్మల సూచన

## కూటమి పాలనకు ప్రజల పట్టం..

ఇది అమూల్యమైన తీర్పు: పవన్ కల్యాణ్

2

- మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ప్రభంజనంపై పవన్ కల్యాణ్ హర్షం
- ప్రభుత్వ పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని వెల్లడి
- ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా ప్రజలు కూటమి వైపేనని స్పష్టీకరణ
- జనసేనకు బలమైన మద్దతిచ్చిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే జోరు కొనసాగిస్తామని ధీమా



మన ప్రజాపక్షం,అమరావతి

ఆంధ్రప్రదేశ్ పుర పాలక ఎన్నికల్లో కూటమి పక్షాలు సాధించిన అఖండ విజయంపై జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపు తమ ప్రభుత్వ పాలనపై పట్టణ, నగర ప్రాంతాల ప్రజలు చూపిన



## కంగ్రాట్స్ చంద్రబాబు టీమ్!

- మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై స్పందించిన వైసీపీ అధినేత జగన్
- చంద్రబాబు, పోలీసులు, ఎస్ఈసీకి కంగ్రాట్స్ అంటూ వ్యంగ్యం
- ఇవి ఎన్నికలు కాదని, ఏకపక్షంగా జరిగిన సెలక్షన్లని ఆరోపణ
- నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు ప్రక్రియను హైజాక్ చేశారని విమర్శ
- ఎన్నికల సంస్కరణల ఆవశ్యకత స్పష్టమైందని వ్యాఖ్య

2



మన ప్రజాపక్షం,అమరావతి

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కూటమి ప్రభంజనం సృష్టిస్తున్న వేళ, వైసీపీ

## ఇది సంబరాలకు కాదు సేవకు సమయం

- పురపాలిక తీర్పుపై నారా లోకేశ్
- పురపాలిక తీర్పును వినయంతో స్వీకరిస్తున్నామని తెలిపిన మంత్రి లోకేశ్

2



## ఆలస్యం చేయకండి..త్వరగా చర్చకు రండి

ఇప్పటికే 24 గంటలు గడిచిపోయాయి: మోదీకి సవాల్ విసిరిన రాహుల్

ప్రతిపక్షాలు దేశద్రోహులంటూ బీజేపీ చేసిన ఆరోపణలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని రాహుల్‌గాంధీ తెలిపారు. నిజమైన దేశద్రోహులు ఎవరో చర్చించుకుందామని మోదీకి సవాల్ విసిరారు.



2

మన ప్రజాపక్షం,ఢిల్లీ

తనతో చర్చకు రావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సవాలు విసిరి 24 గంటలు గడిచిపోయాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రతిపక్షం దేశద్రోహి అని మోదీ అరోపించడంపై రాహుల్ మండిపడ్డారు. 'అసలు దేశద్రోహి ఎవరు? విదేశీ శక్తులతో ఎవరికి సంబంధాలు ఉన్నాయి? ఆ సంబంధాలు ఎలాంటివి? ఆలస్యం చేయకండి, త్వరగా చర్చకు రండి, భయపడకండి' అని మోదీకి సవాల్ విసిరారు. ఏ వేదికైనా, ఏ సమయమైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని రాహుల్ పేర్కొన్నారు.మీడియా, యువత సమక్షంలో ఒకే వేదికపై మాట్లాడుకుందామన్న రాహుల్, ఈ

## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి

31మంది మృతి



2

మన ప్రజాపక్షం,ఉక్రెయిన్

ఉక్రెయిన్‌వ్యాప్తంగా రష్యా దళాలు ఒకేసారి భీకర దాడులతో విరుచుకుపడ్డాయి. దేశంలోని 9 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని రాత్రికి రాత్రే భారీ క్షిపణులు, డ్రోన్ల

All are Continues Second Page

## కూటమి పాలనకు ప్రజల పట్టం..

మొదటి పేజీ తరువాయి

విశ్వాసానికి, ఆమోదానికి నిదర్శనమని ఆయన అభివర్ణించారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో, ఈ ప్రజా తీర్పును ఎంతో అమూల్యమైనదిగా భావిస్తున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మౌలిక సదుపాయాల కల్పన, రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో అనుసరిస్తున్న విధానాలకు ప్రజల నుంచి బలమైన మద్దతు లభించిందని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని విశ్లేషించారు.ఈ సందర్భంగా ప్రత్యర్థి పార్టీపై పవన్ కల్యాణ్ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన తర్వాత ఆ పార్టీ ఈవీఎంలను నిందించిందని గుర్తు చేశారు. అయితే, ఇప్పుడు బ్యాలెట్ పత్రాల ద్వారా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు అదే స్థాయిలో కూటమికి అఖండ విజయాన్ని కట్టబెట్టారని అన్నారు. “ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా ప్రజలు కూటమి పక్షానే ఉన్నారని ఈ ఫలితాలతో స్పష్టమైంది” అని ఆయన తన ప్రకటనలో తేల్చి చెప్పారు. ప్రజా తీర్పును గౌరవించకుండా, కేవలం ఆరోపణలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారు.ఈ ఎన్నికల్లో జనసేన పార్టీకి లభించిన బలమైన మద్దతు ఎంతో విలువైనదని పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. పలు మున్సిపాలిటీల్లో చైర్మన్, మేయర్ అభ్యర్థులుగా పోటీ చేసిన జనసేన నాయకులు గెలుపొందడం, అనేక చోట్ల భారీ ఆధిక్యాలు కనబరచడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పట్టణ, నగర ప్రాంతాల ప్రజలు జనసేనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయబోమని, వారి ఆదరణకు అనుగుణంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. కూటమిలోని జనసేన, టీడీపీ, బీజేపీలకు అండగా నిలిచిన ఓటర్లకు, గెలుపొందిన అభ్యర్థులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చారిత్రాత్మక విజయం కోసం అహర్నిశలు శ్రమించిన మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల కృషిని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు అపారమైన పాలనానుభవంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో మరింత ముందుకు తీసుకువెళ్తామని పవన్ కల్యాణ్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో సాధించిన ఈ ఘన విజయం తమలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలను పునరావృతం చేస్తామనే పూర్తి విశ్వాసం ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఏసీబీ వలలో మెప్మా ఏడీ..

మొదటి పేజీ తరువాయి

ఆస్తులను గుర్తించారు.మంగళవారం హైదరాబాద్‌తో పాటు మొత్తం 10 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. యాదగిరి రావు నివాసం, కార్యాలయం, బంధువులు, బినామీలకు సంబంధించిన ఇళ్లలో ఈ సోదాలు జరిగాయి.ఏసీబీ డీసీపీ ఆనంద్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఉప్పల్ హైకోర్టు కాలనీలో 334 గజాల స్థలంలో నిర్మించిన +o3 భవనం విలువ సుమారు రూ. 2 కోట్లు ఉంటుందని అంచనా. దీంతో పాటు ఉప్పల్‌లోనే రెండు ప్లాట్లు, ఒక వాణిజ్య దుకాణం, హబ్సిగూడ, పెద్ద అంబర్‌పేట్, మేడిపల్లి, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో మొత్తం 12 ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు పత్రాలను గుర్తించారు.సోదాల్లో సుమారు 1.8 కిలోల బంగారం (1,792 గ్రాములు), 3 కిలోల వెండి ఆభరణాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు రూ. 73 లక్షల విలువైన టయోటా ఫార్చ్యూనర్, మరో కారు, మూడు ద్విచక్ర వాహనాలను గుర్తించారు. వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ. 32.30 లక్షల నగదు నిల్వలు, రూ. 29 లక్షల విలువైన గృహోపకరణాలు, రూ. 7 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు ఉన్నట్లు తేలింది.ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఈ ఆస్తుల విలువ రూ. 4.75 కోట్లుగా లెక్కగట్టామని, బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ ఇంకా చాలా ఎక్కువగా ఉంటుందని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. యాదగిరి రావు కుమారుడికి సంబంధం ఉన్నట్లు భావిస్తున్న రబ్బర్ ఫ్యాక్టరీ, ట్రాన్స్‌మిషన్ పరిశ్రమల్లోని పెట్టుబడులపై కూడా అధికారులు ఆరా తీస్తున్నారు. అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన అధికారులు, యాదగిరి రావును ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ఈ కేసులో విచారణ కొనసాగుతో

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు పెంపు

మొదటి పేజీ తరువాయి



షెడ్యూల్ ప్రకారం పట్టభద్రుల ముసాయిదా ఓటరు జాబితాను ఈనెల 25న వెలువరిస్తామని, ఆరోజు నుంచి డిసెంబర్ 10 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి తెలిపారు. అయితే ఓటు హక్కు నమోదు దరఖాస్తు సమర్పణకు మాత్రం ఈనెల 6 వరకు కాకుండా ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ల దాఖలు చివరి తేదీ వరకు అవకాశం కల్పిస్తున్నట్లు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రెండు రోజులుగా ఓటరు నమోదుకు సంబంధించి.. సీఈఓ అధికారిక పోర్టల్ మొరాయించడంతో పట్టభద్రులు ఇబ్బంది పడాల్సివస్తోందని, ఆన్‌లైన్ ప్రక్రియ నిలిచిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. త్వరలోనే సమస్యలను పరిష్కరించి సేవలన్నీ పునరుద్ధరిస్తామన్నారు

## ఆలస్యం చేయకండి.. త్వరగా చర్చకు రండి

మొదటి పేజీ తరువాయి

చర్చలో వ్యాఖ్యతగా ూూ చీఫ్ మోహన్ భగవత్‌ను కూర్చోబెట్టినా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని వ్యాఖ్యానించారు. ఆర్థిక వ్యవస్థ, అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు, క్యాబినెట్‌కు సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం, అదానీ కేసులను మూసివేయడం, ఎప్‌స్టీన్ అంశాలపై బహిరంగంగా చర్చించడానికి తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. అసలు నిజాలు ఏంటో ప్రజల ముందు బయటపెడతానని రాహుల్ గాంధీ వెల్లడించారు.

**పరువు నష్టం దావా ఎందుకు వేయడం లేదు?**

తనపై చేస్తున్న ఆరోపణలపై కూడా రాహుల్ ఎక్స్ పోస్టులో ప్రస్తావించారు. “నాపై ఆరోపణలు చేస్తున్నారు కదా? రండి వాటి గురించి కూడా మాట్లాడుదాం. బహుశా నాపై సుమారు 45 పరువు నష్టం దావాలు ఉన్నాయి. కానీ, ఈ చర్చా అంశంపై, విదేశీ సంబంధాల విషయంలో మాత్రం మీరు ఎందుకు పరువు నష్టం దావా వేయడం లేదు? వేయండి చూద్దాం, దానిపై కూడా బహిరంగంగా చర్చిద్దాం” అని రాహుల్ గాంధీ మోదీకి సవాల్ విసిరారు. చివరిలో మోదీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు రాహుల్.విదేశీ సహాయంతో మోదీ ప్రధానమంత్రి అయ్యారని, భారతదేశ ఆర్థిక వ్యవస్థ విదేశీ శక్తుల నియంత్రణలో, మద్దతుతో ఉందని రాహుల్ గాంధీ ఇటీవల చేసిన ఆరోపణల నేపథ్యంలో ఈ కొత్త సవాలు తలెత్తింది. అంతకుముందు, రాహుల్ గాంధీ తన ఎక్స్ ఖాతాలో చేసిన పోస్టులో, “మోదీ, ఈ దేశానికి అబద్ధాలు చెప్పడం ఆపండి. మీరు విదేశీ సహాయం వల్లే ప్రధాని అయ్యారు. విదేశీ సహాయం వల్లే ప్రధానిగా కొనసాగుతున్నారు. మీ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విదేశీయుల నియంత్రణలో, మద్దతుతో ఉంది. విదేశీ సోషల్ మీడియా మీకు పూర్తి మద్దతు ఇస్తోంది” అని పేర్కొన్నారు.

**మోదీ ఏమన్నారంటే?**

ఇదిలా ఉండగా, ఇటీవల గుజరాత్‌లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జరిగిన రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకల్లో పాల్గొన్న మోదీ ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రతిపక్షం తమ ప్రజాస్వామ్య పాత్రను నిర్వర్తించకుండా అడ్డంకులు సృష్టించే శక్తిగా మారిందని వ్యాఖ్యానించారు. దేశాన్ని విభజించడానికి కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని ఆయన ఆరోపించారు.

## పేదల కోసం పరితపించే మహోరుషి ప్రధాని

మొదటి పేజీ తరువాయి

రెడ్డి ఆధ్వర్యంలో నిర్మల్‌లో నిర్వహించిన మహా పాదయాత్ర సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు.మనదేశ పౌరులే మన ప్రధానిని నిర్ణయించాలని, పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్ వంటి దేశాల వ్యక్తులు వచ్చి నిర్ణయిస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. సీఏఏ, ఎన్ఆర్‌సీలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని చెబుతూ పరాయి దేశస్థులకు భారత్‌లో ఓటు హక్కు ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. ఇలాగే మొరిగితే త్వరలో ఎన్ఆర్‌సీ కూడా పట్టుకొస్తామని, పరాయి దేశస్థులను తరిమి కొడతామని హెచ్చరించారు. తనను, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నవారిపై సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారెక్కడున్నా వదిలిపెట్టమని, వారి బట్టలూడదీసి కొడతామని హెచ్చరించారు.

**కాంగ్రెస్ పునాదులు కదిలాయి: రఘునందన్**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాదయాత్రతో తెలంగాణలో కాంగ్రెస్ పునాదులు కదిలాయని, అందువల్లే పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడు తూ.. రాష్ట్ర విభజన హామీల మీద సోయి ఉంటే గత 12 ఏళ్లుగా మహేశ్ గౌడ్ ఏమీ చేశారో చెప్పాలని, వాటిపై జంతర్ మంతర్‌లో ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ప్రజలకు తాగేందుకు నీళ్లు కూడా లేని పరిస్థితిని రేవంత్ ప్రభుత్వం కల్పించిందని ఆయన ఆరోపించారు.

## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి

### 31మంది మృతి

మొదటి పేజీ తరువాయి

వర్షం కురిపించడంతో ఉక్రెయిన్ అల్లాడిపోయింది. దక్షిణ ఉక్రెయిన్‌లో జపోరిజియా ప్రాంతంలో మానవతా సాయం పొందుతున్న స్థావరంపై.. ఏకంగా 1.5టన్నుల పేలుడు పదార్థాలు కలిగిన బంకర్ బస్టింగ్ బాంబులను రష్యా ప్రయోగించింది. ఈ ఘోర దాడిలో మరణించిన వారి సంఖ్య మంగళవారం నాటికి 31కి చేరింది. శిథిలాల కింద డజన్ల కొద్ది పౌరులు చిక్కుకుపోవడంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. పేలుళ్ల ధాటికి ఉక్రెయిన్ దేశవ్యాప్తంగా పలు విద్యుత్ ప్లాంట్లు, ఇంధన మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయి. రష్యా ఒకే రాత్రి 289 అటాక్ డ్రోన్లు, 17 బాలిస్టిక్ మిస్సైళ్లు, 59 క్రూయిజ్ క్షిపణులను ఏకకాలంలో 9 ప్రాంతాల్లో ప్రయోగించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు.



## తుమ్మిడిహెట్టి చర్చలు వేగవంతం

మొదటి పేజీ తరువాయి

ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారు. అయితే మహారాష్ట్రకు, అక్కడి ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా సాంకేతిక, పర్యావరణ, ముంపు అంశాలను సమగ్రంగా పరిశీలించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శుల నేతృత్వంలో సంయుక్త కమిటీని ఏర్పాటు చేసి, బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యత, ముంపు విస్తీర్ణం, పరిహారం తదితర అంశాలపై అధ్యయనం చేయాలని నిర్ణయించారు. ఈ భేటీలో కుదిరిన అవగాహనను కార్యాచరణలోకి తీసుకెళ్లే దిశగా తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**152 మీటర్ల ఎత్తు నిర్మాణానికే పట్టు**

తుమ్మిడిహెట్టి ప్రాణహిత–చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టులో కీలకమైన బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి ఐదు దశాబ్దాలుగా వివిధ స్థాయిల్లో చర్చలు జరుగుతున్నాయి. 1975లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మధ్య ప్రాణహిత జలాల వినియోగంపై ఒప్పందం కుదరగా.. 2016 ఆగస్టు 23న జరిగిన అంతర్రాష్ట్ర బోర్డు సమావేశంలో తుమ్మిడిహెట్టి బ్యారేజీని 148 మీటర్ల ఎత్తుతో నిర్మించేందుకు మహారాష్ట్ర అంగీకరించింది. అయితే ఈ ఎత్తుతో ఆశించిన స్థాయిలో నీటిని తరలించడం సాధ్యం కాదని తెలంగాణ ప్రజా ప్రభుత్వం భావిస్తోంది. 150 నుంచి 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లి వరకు నీటిని తరలించే అవకాశం ఉందని వాదిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల కేంద్ర జలసంఘం ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల అధికారుల మధ్య చర్చలు కూడా జరిగాయి. తాజాగా సీఎం ఆదేశాలతో మహారాష్ట్రతో సంప్రదింపులను మరింత వేగవంతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

## పంట కోతలను వాయిదా వేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

మురసు తుఫాను ప్రభావం నేపథ్యంలో నష్టం వాటిల్లకుండా ఉండేందుకు పంటల కోతలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు విజ్ఞప్తి చేశారు. అలాగే రైతులు పంటల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు వారిని అప్రమత్తం చేయాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయం నుంచి తుమ్మల 'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావంతో యాసంగి సీజన్‌లో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అధిక నీటి అవసరం ఉన్న పంటల విషయంలో పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని, తక్కువ నీటితో సాగు చేసుకునే చిరుధాన్యాలు, పశుగ్రాస పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కాగా, నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం వద్దేపల్లికి చెందిన రిటైర్డ్ మేజర్, ప్రకృతి వ్యవసాయ రైతు సీహెచ్ నవీన్ కుమార్ తన సమీకృత వ్యవసాయ విజయ గాథను రైతులతో పంచుకున్నారు. భారత సైన్యంలో మేజర్‌గా పనిచేసిన ఆయన ప్రస్తుతం తన కుటుంబ సభ్యులతో కలిసి 15 ఎకరాల్లో సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్నారు. వరి, కూరగాయల సాగుతో పాటు పాడి పశువులు, నాటుకోళ్లు, చేపల పెంపకం, మునగ, నేపియర్ గడ్డి, బంతిపూల సాగు చేపడుతున్నారు. వర్మీ కంపోస్టు, వర్మీవాష్, ప్రకృతి వ్యవసాయ కషాయాలను తయారుచేసి విక్రయిస్తున్నారు. బయో రిసోర్స్ సెంటర్ ఏర్పాటుచేసి ఇతర రైతులకు సేంద్రియ ఎరువులు, జీవఉత్పత్తుల తయారీకి అవసరమైన సామగ్రి అందిస్తున్నామని వివరించారు. నవీన్ కుమార్‌ను మంత్రి తుమ్మల ప్రత్యేకంగా అభినందించారు.

## కంగ్రాట్స్ చంద్రబాబు టీమ్!

మొదటి పేజీ తరువాయి

అధినేత జగన్ సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. ఎన్నికల ప్రక్రియ ఏకపక్షంగా జరిగిందని ఆరోపిస్తూ, ఇవి ఎలక్షన్లు కావని, సెలెక్షన్లు అని ఆయన వ్యంగ్యం ప్రదర్శించారు.చంద్రబాబు, పోలీసులు, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి జగన్ వ్యంగ్యంగా అభినందనలు తెలిపారు. “ప్రతిపక్షానికి పోటీ చేసే అవకాశమే ఇవ్వకుండా ఎన్నికల్లో అద్భుతంగా ఎలా గెలవచ్చో నిరూపించినందుకు చంద్రబాబు టీమ్, పోలీసులు, ఎస్ఈసీకి కంగ్రాట్స్!” అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.నామినేషన్ల దగ్గరి నుంచి మొదలుకొని స్క్రూటినీ, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ ఏజెంట్ల నియామకం, పోలింగ్ సరళి, పోలింగ్ శాతం, చివరకు కౌంటింగ్ వరకు ప్రతీ దశను అధికార పక్షం హైజాక్ చేసిందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. అభ్యర్థులను ప్రజలు ఎన్నుకోలేదని, అధికార పార్టీయే వారిని సెలెక్ట్ చేసిందని ఎద్దేవా చేశారు.ఈ పరిణామాల నేపథ్యంలో దేశంలో ఎన్నికల సంస్కరణలు ఎంత అవసరమో స్పష్టమవుతోందని జగన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా వెలువడుతున్న మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి భారీ విజయం దిశగా దూసుకెళుతుండగా, వైసీపీ అనేకచోట్ల పరాజయం పాలవుతున్న నేపథ్యంలో జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## ఇది సంబరాలకు కాదు సేవకు సమయం

మొదటి పేజీ తరువాయి

పురపాలిక ఎన్నికల ఫలితాలు సంబరాలు చేసుకోవడానికి కాదని, ప్రజలకు మరింత సేవ చేసేందుకు లభించిన అవకాశమని రాష్ట్ర మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ లో కూటమి ప్రభంజనం సృష్టిస్తున్న నేపథ్యంలో, ప్రజా తీర్పును తమ ప్రభుత్వం ఎంతో వినయంతో స్వీకరిస్తోందని, ఈ గెలుపు పట్ల తాము పొంగిపోవడంలేదని ఆయన పేర్కొన్నారు. పురపాలిక ఎన్నికల ఫలితాల ట్రెండ్ పై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు.గత రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో కొనసాగుతున్న సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదమే ఈ విజయమని లోకేశ్ అభివర్ణించారు. ఈ విజయం కోసం సమష్టిగా కృషి చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కూటమి తరఫున గెలుపొందిన అభ్యర్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.“ఎన్నికలు ముగిశాయి. ఇక మా ఏకైక లక్ష్యం సేవ మాత్రమే. పార్టీలకు అతీతంగా ప్రతి పౌరుడికి సేవ చేస్తాం. ఇక్కడ అహంకారానికి ఎలాంటి తావులేదు” అని లోకేశ్ స్పష్టం చేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తమ అసలైన బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. వారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు గతంలో కంటే మరింత కష్టపడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా తీర్పు తమపై మరింత బాధ్యతను పెంచిందని, దానిని నిబద్ధతతో నెరవేరుస్తామని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వర్ధన్నపేట నూతన సీఐ సంజీవరావు

**ఇటీవల వర్ధన్నపేట సీఐగా బాధ్యతలు స్వీకరించిన సంజీవరావు**

**పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వక భేటీ**



జనగామ,మన ప్రజాపక్షం:
పాలకుర్తి మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డిని ఇటీవల నూతనంగా వర్ధన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సంజీవరావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మర్యాదపూర్వక భేటీలో రాయపర్తి మండల పరిధిలో గల గ్రామాల శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు.



# అనారోగ్యంతో యువకుడి మృతి.. ఎమ్మెల్యే పల్లా సంతాపం

**వరుణ్ కళ్యాణ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే**

జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ పట్టణంలోని 25వ వార్డుకు చెందిన అలేటి నరేందర్ కుమారుడు వరుణ్ కళ్యాణ్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మృతుడి నివాసానికి చేరుకుని వరుణ్ కళ్యాణ్ మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# యువతలోని ప్రతిభను వెలికితీసేందుకే యువజన ఉత్సవాలు

**అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్**

నిర్మల్,మన ప్రజాపక్షం:
యువతలో దాగి ఉన్న సృజనాత్మకత, కళా నైపుణ్యాలను వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకే జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాథోడ్ రమేష్ అన్నారు.మంగళవారం సోఫీనగర్‌లోని స్థానిక జె.వి.ఎన్.ఆర్. ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు--2026లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక పోటీలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఇటువంటి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. స్వామి వివేకానందుని ఆశయాలు, సందేశాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని, ఆయన బోధనలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జానపద బృంద గానం, జానపద బృంద నృత్యం, నాటిక, చిత్రలేఖనం, కవితా రచన తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఆయా విభాగాల్లో ప్రథమ బహుమతి సాధించిన విజేతలు రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీల్లో నిర్మల్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సేవల శాఖ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ వినోద్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి, న్యాయ నిర్ణేతలు జోసఫ్ బాబురావు, ఎట్టెం రజిత, సౌమ్య, మధు, మెట్టు రవి, కొండూరు పోతన్న, విశ్వనాథ్ వర్మ, చెనిగారపు నాగరాజు, వేణుగోపాల్, ఎర్రన్న, రఫిక్, పేట కార్యదర్శి భూమన్న, రవీందర్, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

# రూ.1,778 కోట్లకు పైగా వ్యవసాయ రుణాలు పునర్వ్యవస్థీకరణ

**మండలాల వారీగా కరువు తీవ్రత గుర్తింపు**

**గ్రామాల వారీగా అర్హులైన రైతుల గుర్తింపు**

**అర్హులైన రైతులకు బ్యాంకులు పూర్తి సహకారం అందించాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**




నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లాలోని 13 మండలాలు తీవ్ర కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించిన నేపథ్యంలో కరువు ప్రభావిత రైతులకు ఆర్థిక ఉపశమనం కల్పించడం, వ్యవసాయ రుణాల పునర్వ్యవస్థీకరణ,నూతన పంట రుణాల మంజూరు తదితర అంశాలపై,అదనపు కలెక్టర్లు బి.చెన్నయ్య, దేవ సహాయంతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బ్యాంక్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కరువు పరిస్థితుల నేపథ్యంలో పంట నష్టాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అర్హులైన రైతులకు రుణ పునర్వ్యవస్థీకరణ ద్వారా ఉపశమనం కల్పించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి బ్యాంకులు ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని, నిర్దేశించిన గడువులోగా రుణ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలోని 10 మండలాలు ఊర్కొండ,వెల్దండ వంగూర్,చారగొండ,అమ్రాబాద్, పదరా,బల్మూర్,లింగాల,పెద్ద కొత్తపల్లి,కోడేరు మండలాల్లో పంట నష్టం జరిగినట్లు తీవ్రత మండలాలుగా గుర్తించిన అర్హత కలిగిన రైతుల వ్యవసాయ రుణాలకు 12 నెలల మారటోరియం కల్పించి, రుణాల తిరిగి చెల్లింపు వ్యవధిని గరిష్ఠంగా 60 నెలల వరకు పొడిగించేలా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కల్వకుర్తి,అచ్చంపేట, బిజినపల్లి మరో మూడు మండలాలు పాక్షికంగా కరువు మండలాలను ప్రకటించగా అర్హులైన రైతుల వ్యవసాయ రుణాలకు 12 నెలల మారటోరియం కల్పించి, రుణాల తిరిగి చెల్లింపు వ్యవధిని గరిష్ఠంగా 36 నెలల వరకు స్వల్పకాలిక పంట రుణాలను వడ్డీతో సహా మధ్యకాలిక రుణాలుగా మార్చే ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. మారటోరియం ముగిసిన అనంతరం నిర్ణీత షెడ్యూల్ ప్రకారం రుణాల చెల్లింపులు జరిగేలా చూడాలని బ్యాంకు అధికారులకు సూచించారు.జిల్లా వ్యాప్తంగా బ్యాంకుల ద్వారా 65,893 మంది రైతులు రూ.1,125.10 కోట్ల విలువైన పంట రుణాలు పొందగా, మరో 27,297 మంది రైతులు రూ.653.41 కోట్ల విలువైన వ్యవసాయ కాలపరిమితి రుణాలు పొందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ రుణాలకు సంబంధించి నిబంధనల ప్రకారం అర్హులైన రైతులందరికీ పునర్వ్యవస్థీకరణ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో కరువు పరిస్థితుల కారణంగా పంట దిగుబడులు తగ్గడంతో పాటు సాగునీటి కొరత ఏర్పడి రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన రైతులకు రుణ పునర్వ్యవస్థీకరణ ప్రయోజనాలు అందించాలని స్పష్టం చేశారు.రుణాల పునర్వ్యవస్థీకరణతో పాటు తదుపరి పంటల సాగు కోసం రైతులకు కొత్త పంట రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలను సకాలంలో మంజూరు చేయాలని సూచించారు. కరువు ప్రభావిత రైతుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, వారిపై ఎలాంటి ఒత్తిడి లేదా బెదిరింపులకు పాల్పడరాదని స్పష్టం చేశారు. అర్హులైన రైతుల నుంచి బలవంతపు రుణ వసూళ్లు చేయకూడదని బ్యాంకు అధికారులకు సూచించారు. జిల్లాలో కరువు పరిస్థితులు, పంట నష్టాల తీవ్రతను పరిగణనలోకి తీసుకుని మండలాలను గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. పంట నష్టం అధికంగా ఉన్న మండలాల్లో రైతులకు అవసరమైన ఉపశమన చర్యలు అందించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలు, మండలాల వారీగా అర్హులైన రైతులను, వారి రుణ ఖాతాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు వేదికలు, గ్రామసభలు, ఆర్థిక అక్షరాస్యత శిబిరాల ద్వారా రుణ పునర్వ్యవస్థీకరణపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.వచ్చే వారం రోజుల్లో మండల స్థాయిలో బ్యాంకు శాఖల వారీగా సమన్వయ సమావేశాలు నిర్వహించి,రుణపునర్వ్యవస్థీకరణ అమలు పురోగతిపై నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.కరువు పరిస్థితుల్లో రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్,ఆర్బిఐ ఏజీఎం ప్రదీప్ చంద్ర,నాబార్డ్ డీడీఎం చందు,జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంతరావు,జిల్లాలోని వివిధ బ్యాంక్ అధికారులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసును ఛేదించిన నర్మెట్ట సర్కిల్ పోలీసులు... నిందితుడి అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

జనగామ, మన ప్రజాపక్షం:జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామానికి చెందిన మిన్నలాపురం సిద్ధయ్య (60) ఈ నెల 23వ తేదీ తెల్లవారుజామున తన వ్యవసాయ భూమి వద్ద తలకు తీవ్ర గాయాలతో కనిపించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల అనుమానాల మేరకు స్నపేట పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు ఇది హత్యగా అనుమానించి దర్యాప్తు ముమ్మరం చేశారు. సుమారు 30 మంది వ్యక్తులను విచారించడంతో పాటు, సుమారు 200 మంది సెల్ఫోన్ నంబర్ల కాల్ డేటా, సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించి సాంకేతిక, క్షేత్రస్థాయి ఆధారాలతో నిందితుడిని గుర్తించారు. దర్యాప్తులో మృతుడి సవతి తల్లి కుమారుడైన మిన్నలాపురం శ్రీనివాస్, తన భార్య, పిల్లల అనారోగ్యాలకు మరియు కుటుంబంలో జరిగిన మరణాలకు సిద్ధయ్య చేతబడి చేయడమే కారణమని మూఢనమ్మకంతో భావించినట్లు వెల్లడైంది. గత ఫిబ్రవరి 3న సిద్ధయ్యపై హత్యాయత్నం చేసినప్పటికీ, అతను ప్రాణాలతో బయటపడ్డాడు. అయినప్పటికీ నిందితుడు మరోసారి హత్యకు పథకం రచించాడు. ఈ నెల 23వ తేదీ తెల్లవారుజామున కొడవటూరుకు



చేరుకుని పాలు పితకడానికి వచ్చిన సిద్ధయ్యపై వెనుక నుంచి కత్తితో తలపై దాడి చేసి, అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసుల దర్యాప్తులో నిందితుడు అరెస్ట్ కాగా, నేరానికి ఉపయోగించిన స్కూటీ, తదితర కీలక వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలించారు.వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశానుసారం, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ పర్యవేక్షణలో జనగామ ఏసీపీ భీమశర్మ ఆధ్వర్యంలో నర్మెట సీఐ పెండ్యాల దేవేందర్ బచ్చన్నపేట ఎస్ఐ శ్రీకాంత్ మరియు సిబ్బంది హమీద్, మాసూద్,నరేష్, అనిల్, రామన్న, వినయ్, హైమద్ పాషా, తిరుపతి, మాకబుల్ ల బృందం ఈ కేసును ఛేదించారు. పర్యవేక్షించిన వెస్ట్ జోన్ డిసిపి,జనగామ ఏసీపీ భీమశర్మ మరియు దర్యాప్తు బృందాన్ని సీపీ అభినందించారు. సాంకేతిక సహకారం అందించిన ఐటీ కోర్ ఏవో సల్మాన్ కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఏసీపీ భీమశర్మ మాట్లాడుతూ ప్రజలు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని, చేతబడి, మంత్రతంత్రాలపై అంధవిశ్వాసం పెంచుకోకుండా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అనారోగ్య సమస్యలకు అర్హత కలిగిన వైద్యులను సంప్రదించాలని, మూఢనమ్మకాలతో ఇతరులపై అనుమానాలు పెంచుకుని హింసకు పాల్పడవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# జన జాతీయ గౌరవ దివస్ -2026, రిఫార్మ్స్ ఉత్సవ్ నిర్వహణకు పక్కా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

**జిల్లాలోని 6 బ్లాకులు, గుర్తించిన 9 గిరిజన గ్రామాల్లో అవగాహన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి**

**గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను ప్రజలకు తెలియజేయాలి**

**సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ, మన ప్రజాపక్షం:
జిల్లాలో జన జాతీయ గౌరవ దివస్-2026, రిఫార్మ్స్ ఉత్సవ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జన జాతీయ గౌరవ దివస్- 2026, రిఫార్మ్స్ ఉత్సవ్ కార్యక్రమాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు, భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాలను నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు, రిఫార్మ్స్ ఉత్సవ్ కార్యక్రమాలను అక్టోబర్ 2 నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని మొత్తం 6 బ్లాకులు, గుర్తించిన 9 గిరిజన గ్రామాల్లో సంబంధిత శాఖల సమన్వయంతో వివిధ అవగాహన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాల్లో భాగంగా భగవాన్ బిర్సా ముండా, ఇతర గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్ర, దేశ స్వాతంత్ర్య పోరాటంలో వారి సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గిరిజన సంప్రదాయ నృత్యాలు, జానపద గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించాలని తెలిపారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, భాషలు, వారసత్వాన్ని ప్రతిబింబించే ప్రదర్శనలు, గ్రామస్థాయిలో అవగాహన ర్యాలీలు, సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు.రిఫార్మ్స్ ఉత్సవ్‌లో భాగంగా గిరిజన విద్యార్థులకు ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్, టాప్ క్లాస్ స్కాలర్‌షిప్‌లపై అవగాహన కల్పించి, దరఖాస్తుల సమర్పణకు సహాయ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఆధార్ నమోదు, ఆధార్ సీడింగ్, స్కాలర్‌షిప్ దరఖాస్తులకు అవసరమైన పత్రాల సమకూర్పులో సహకారం అందించాలన్నారు. గిరిజన కళాకారులు, చేతివృత్తుల వారిని గుర్తించి నమోదు చేయడంతో పాటు వారి హస్తకళలు, సంప్రదాయ ఉత్పత్తుల ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని తెలిపారు.గిరిజన భాషలు, జానపద గీతాలు, సంప్రదాయ కళారూపాలను పరిరక్షించడంతో పాటు అంతరించిపోతున్న గిరిజన కళలు, సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు, స్థానిక విజ్ఞానాన్ని డాక్యుమెంటేషన్ చేయాలని సూచించారు. అలాగే గిరిజనులకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.కార్యక్రమాల నిర్వహణలో భాగంగా జిల్లా పరిషత్, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, వ్యవసాయ, వైద్య ఆరోగ్య, పౌర సరఫరాలు, మహిళా శిశు సంక్షేమ, పశుసంవర్ధక శాఖల అధికారులు, లీడ్ జిల్లా మేనేజర్ తమ శాఖల పరిధిలోని పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బ్యాంకు రుణాలు, ఆర్థిక అక్షరాస్యత, జీవనోపాధి అవకాశాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలని సూచించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జన జాతీయ గౌరవ దివస్ - 2026, రిఫార్మ్స్ ఉత్సవ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీటీడీఓ హసీనా బేగం, డీఏఓ అంబికా సోనీ, డీఎంహెచ్ఓ వాణి శ్రీ, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షం కురిసినా...వాతావరణం ఎలా ఉన్నా...ప్రజాభద్రతలో వెనకడుగు వేయం

**ప్రజల రక్షణే మా బాధ్యత!**

**వర్షంలోనూ విధులు నిర్వహిస్తూ విస్తృత తనిఖీలు చేపడుతున్న సూర్యాపేట పోలీసులు**

సూర్యాపేట,మన ప్రజాపక్షం:
మురుసు తుఫాను ప్రభావంతో జిల్లావ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ సూర్యాపేట జిల్లా పోలీసులు ప్రజాభద్రత విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయకుండా విధులు నిర్వహిస్తున్నారు. వర్షం, ప్రతికూల వాతావరణ పరిస్థితులను సైతం లెక్కచేయకుండా రహదారులపై విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తున్నారు. వర్షం కురిసినా.. వాతావరణం ఎలా ఉన్నా.. ప్రజల రక్షణే మా బాధ్యత..అంటూ, "ప్రజాభద్రతే మా ప్రథమ కర్తవ్యం" అనే సంకల్పంతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు, భద్రతా తనిఖీలు చేపడుతున్నారు.తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలోని ప్రధాన రహదారులు, జంక్షన్లు, కూడళ్లు, సరిహద్దు ప్రాంతాలు, రద్దీ ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తూ వాహనాల రాకపోకలను పర్యవేక్షిస్తున్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలను తనిఖీ చేస్తూ




అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఉంచడంతో పాటు నేరస్తులు, అనుమానిత వ్యక్తుల సంచారాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా జిల్లాలోకి అక్రమ వస్తువులు, నిషేధిత పదార్థాలు ప్రవేశించకుండా తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు.అదేవిధంగా వర్షాల కారణంగా రహదారులు జారుడుగా మారడం, రహదారులపై నీరు నిలవడం, వాహనాల నియంత్రణ కోల్పోవడం వంటి పరిస్థితుల నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వాహనదారులు అతివేగంగా వెళ్లకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పిస్తున్నారు. అవసరమైన ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు.

**ప్రజలకు పోలీసుల భరోసా**

ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు రక్షణగా ఉంటుందని పోలీసులు భరోసా కల్పిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 112కు సమాచారం అందించాలని సూచిస్తున్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోంది. ప్రకృతి ప్రతికూలించినా.. ప్రజల రక్షణ విషయంలో పోలీసులు వెనకడుగు వేయరనే సందేశాన్ని వర్షంలోనూ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది చాటిచెబుతున్నారు.

# బాసర ప్రతిష్టను దెబ్బతీయొద్దు... అభివృద్ధికి సహకరించండి

**గత పాలకుల నిర్లక్ష్యంతోనే బాసర ఆర్జీయూకేటీ అధ్వానం**


**సిఎం రేవంత్ రెడ్డి చొరవతో గాడిన పడుతున్న ట్రిపుల్ ఐటీ**

**విసి ప్రొఫెసర్ గోవర్ధన్ అద్భుత పాలనపై అసత్య ప్రచారాలు తగవు**

**చిన్న సమస్యలను భూతద్దంలో చూపిస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్రయత్నం**

**నిర్మల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు మమ్మాయి రమేష్**

బాసర,మన ప్రజాపక్షం:
పవిత్ర పుణ్యక్షేత్రమైన బాసర సరస్వతీ ఆలయంతో పాటు బాసర ట్రిపుల్ ఐటీ ప్రతిష్టను దెబ్బతీసేలా కొందరు సోషల్ మీడియా గ్రూపుల్లో, పత్రికల్లో అసత్య ప్రచారాలు చేయడం సరికాదని నిర్మల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు మమ్మాయి రమేష్ హితవు పలికారు.మంగళవారం బాసరలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో మారుమూల ప్రాంతమైన బాసర అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ట్రిపుల్ ఐటీని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆ రోజుల్లో తాము సర్పంచ్‌గా, నారాయణరావు పటేల్ ఎమ్మెల్యేగా, వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉండి ఎంతో శ్రమకోర్చి, భూసేకరణకు సహకరించి, కేసులు కూడా భరించి ఈ సంస్థకు పునాది వేశామని భావోద్వేగంగా పేర్కొన్నారు. దాదాపు 9 వేల మంది విద్యార్థులు, 2000 మంది సిబ్బంది,వేల మంది నిరుద్యోగుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ



విశ్వవిద్యాలయాన్ని గత పదేళ్ల పాలకుల నిర్లక్ష్యం, నాటి వీసీ వెంకటరమణ వైఖరి వల్ల జూనియర్ కళాశాల కంటే అధ్వాన్నంగా మార్చేశారని మండిపడ్డారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని రమేష్ తెలిపారు. ఉస్మానియా, జేఎన్‌టీయూ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో పనిచేసిన సుదీర్ఘ అనుభవజ్ఞుడైన ప్రొఫెసర్ గోవర్ధన్ ని బాసర ట్రిపుల్ ఐటీ వైస్ ఛాన్సలర్‌గా నియమించారని, ఆయన రాకతో ఇప్పుడిప్పుడే యూనివర్సిటీ గాడిన పడుతోందని హర్షం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ గోవర్ధన్ అనుభవాన్ని గుర్తించే ప్రభుత్వం ఆయనను మహబూబ్‌నగర్ యూనివర్సిటీ వీసీగా కూడా నియమించిందని గుర్తు చేశారు. రాత్రి వేళల్లో మెస్సులు, హాస్టళ్లను స్వయంగా సందర్శించి విద్యార్థుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తున్న గొప్ప అధికారిపై బురదజల్లడం పద్ధతి కాదన్నారు. విద్యార్థులు సైతం ఆయన ఇక్కడి నుంచి వెళ్లొద్దని బతిమిలాడుకుంటున్న వీడియోలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.కొత్త వీసీ నాయకత్వంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయని రమేష్ వివరించారు. ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఒకటో తారీఖునే జీతాలు అందుతున్నాయని, కేవలం 200 రూపాయల వేతనంతో హౌస్ కీపింగ్‌లో కూలిపని చేసుకునే 19 మంది సిబ్బందిని రెగ్యులరైజ్ చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. విద్యార్థుల ప్లేస్‌మెంట్ల కొరకు ఎన్నో కొత్త సంస్థలను తీసుకొస్తూ, క్రమశిక్షణతో యూనివర్సిటీని ఉన్నత స్థానానికి తీసుకెళ్లేందుకు వీసీ రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని చెప్పారు.యూనివర్సిటీలో చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని భూతద్దంలో చూపిస్తూ పత్రికలకు, సోషల్ మీడియా గ్రూపులకు ఎక్కించడం వెనుక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని టార్గెట్ చేసే కుట్ర దాగి ఉందని మమ్మాయి రమేష్ ఆరోపించారు. ఇటీవల నీటి సమస్య తలెత్తితే విద్యార్థులకు సెలవులు ప్రకటించడాన్ని మీడియాలో పెద్ద ఎత్తున నెగెటివ్‌గా చూపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బాసర ఆలయానికి రూ.354 కోట్లతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరింతగా అభివృద్ధి చేస్తోందని, రాబోయే రెండేళ్లలో బాసర ఆలయం, యూనివర్సిటీ తెలంగాణలోనే ప్రత్యేక స్థానంలో నిలవబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు.ఏవైనా అంతర్గత సమస్యలు ఉంటే స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు, లేదా తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని, అంతేకానీ బాసర ప్రతిష్టను, ఉపాధిని దెబ్బతీసేలా అపోహలు సృష్టించవద్దని కోరారు. అలాగే చిన్న చిన్న కారణాల వల్ల వక్కన పెట్టిన కొందరు ఉద్యోగులను మానవీయ కోణంలో తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వీసీని కోరనున్నట్లు వెల్లడించారు. బాసర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.



# జనగామ 3వ వార్డులో గడపగడపకూ గ్రాడ్యుయేట్ నమోదు

జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ పట్టణంలోని 3వ వార్డు పరిధిలో పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఓటు నమోదు కార్యక్రమాన్ని నాయకులు గడపగడపకూ తిరుగుతూ విస్తృతంగా నిర్వహించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని ప్రకటించిన సందర్భంగా, ఆయన గెలుపును ఆకాంక్షిస్తూ ఈ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ నిరుద్యోగులకు, యువతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ పెద్దపీట వేస్తోందని, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. జనగామ జిల్లాలోని డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు, ఇంజనీర్లు మరియు వైద్యులు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు.?3వ వార్డులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, సుమారు 350 మంది పట్టభద్రుల ఓట్లను నమోదు చేసినట్లు నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.దామోదర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు మోర్తాల ప్రభాకర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లు కోట నాయక్, దామెర నాగరాజు, సీనియర్ నాయకులు దొమ్మాట చలపతి రెడ్డి, దిశా కమిటీ మెంబర్ బక్క శ్రీను, మాజీ అధ్యక్షులు మచ్చ ప్రవీణ్ మరియు శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే ఓటు నమోదు చేసుకున్న మాచర్ల రాములు, బుక్యా శ్రీనివాస్, ప్లానర్ రాజు, జిత్తు, కరుణాకర్ రెడ్డి, రాజ్ సంపత్, సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి నిహారిక

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ సెక్రెటరీ నిహారిక మంగళవారం నాడు నాగర్ కర్నూల్ పట్టణంలోని సబ్ జైలును సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడుతూ వారికి కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేని వారికి మా సంస్థ తరపున ప్రభుత్వ న్యాయవాదిని ఉచితంగా నియమిస్తాం అని అన్నారు. ఈ సందర్భంగా వంటశాలను, ఆహార పదార్థాలను, అదేవిధంగా వంట సరుకులను పరిశీలించడం జరిగింది. ఆహార పదార్థాలను రుచి చూడడం జరిగింది. ఖైదీలకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తున్నారా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. తదనంతరం జైలు పరిసరాలను కలియతిరిగి, జైలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ గుణశేఖర్ నాయుడు,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పవన శేష సాయి,జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రాడ్యుయేట్ ఏమ్మెల్సీ ఓటర్ నమోదు గడువు తేదీని పెంచాలి

**ప్రధాన ఎన్నికల అధికారిని కలిసిన బీఎస్పీ నాయకులు**

**ఓటరు నమోదు ప్రక్రియలో క్షేత్ర స్థాయిలో ఉన్న వాస్తవ ఇబ్బందులను తెలంగాణ సీఈఓ దృష్టికి తీసుకెళ్లిన బీఎస్పీ**

**సావధానంగా విని నవంబర్ 6 తర్వాత కూడా నమోదుకు అవకాశం ఉంటుందన్న సీఈఓ**

హైదరాబాద్,మన ప్రజాపక్షం:
బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ ఆదేశాల మేరకు మంగళవారం నాడు బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుండెల ధర్మేందర్ మరియు బానోత్ రవీందర్ నాయక్ ల బృందం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారిని కలిశారు. గ్రాడ్యుయేట్ ఏమ్మెల్సీ ఓటర్ నమోదు తేదీని పొడిగించాలని, ఎన్నికలకు సంబందించిన సమాచారాన్ని మరియు ప్రక్రియను అధికారిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారాన్ని కల్పించాలని, సాంకేతిక లోపాలను సవరించి, ఎన్నికల కమిషన్ ద్వారా స్వయంగా అన్ని మండల కేంద్రాలలో ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తదితర ప్రతిపాధనలతో కూడిన వినతిపత్రం బిఎస్పీ నాయకులు అందజేశారు. అన్ని అంశాలపట్ల సుధీర్ఘ చర్చల అనంతరం సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ బరుగు లింగం, జిల్లా అధ్యక్షులు సొంటె శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు ప్రవీణ్, జిల్లా కార్యదర్శి గంగాధర్, ఈసీ మెంబెర్ గుండేటి మహేందర, జూబ్లీహిల్స్ అసెంబ్లీ అధ్యక్షులు ఎడల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ ప్రజలకు తాగునీటి భరోసా

**వేసవి దాహానికి ముందస్తు 'నీటి' రక్షణ కవచం**

**ఎండకాలం ఇబ్బందులపై అధికారుల ముందస్తు చర్యలు**

**ఎస్సార్ఎస్పీ ప్రాజెక్టును సందర్శించిన మున్సిపల్ వైస్ చైర్మన్**



నిర్మల్,మన ప్రజాపక్షం:
ఎల్నినో ప్రభావంతో రానున్న వేసవిలో నిర్మల్ పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి తెలిపారు. పట్టణానికి తాగునీరు అందించే ఎస్సార్ఎస్పీ ప్రాజెక్టును ఆయన అధికారులతో కలిసి సందర్శించి, ప్రస్తుత నీటి నిల్వలు, వేసవిలో నీటి సరఫరా పరిస్థితిపై సమీక్షించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ ప్రస్తుత నీటి మట్టాన్ని పరిశీలిస్తే పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలిగే అవకాశాలు లేవని, వేసవి అవసరాలకు సరిపడా నీరు అందుబాటులో ఉందని తెలిపారు. ఒకవేళ అనుకోని పరిస్థితుల్లో నీటి నిల్వలు తగ్గినప్పటికీ, ఆ పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించినట్లు పేర్కొన్నారు.ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా తాగునీటి పైపులైన్లలో లీకేజీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడైనా నీటి లీకేజీలు గుర్తించినట్లయితే వెంటనే మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.వేసవిలో ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నీటి వృథాను అరికట్టేందుకు ప్రజలు కూడా సహకరించాలని అప్పాల గణేష్ చక్రవర్తి విజ్ఞప్తి చేశారు.వెంట కౌన్సిలర్లు గోపు గోపి, పెండం శ్రీనివాస్,నాందేడపు చిన్నురఫీ, చెనిగరపు నరేష్, జకి, శ్రీకాంత్ యాదవ్, డిఈ హరిభువన్ పాల్గొన్నారు.

# నిర్మల్ గడ్డపై 'కాషాయ' కుంభమేళా..కిలోమీటర్ల మేర జనసంద్రం

**బీజేపీ 'మహా పాదయాత్ర'తో దద్దరిల్లిన నిర్మల్**

**జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన జిల్లా**



నిర్మల్,మన ప్రజాపక్షం:
నిర్మల్ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన భారతీయ జనతా పార్టీ 'లోక్‌తంత్ర బచావో' మహా పాదయాత్ర రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టించింది. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించాలన్న నినాదంతో, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ బీజేపీ శాసనసభాపక్ష నేత, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో ఈ భారీ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజకవర్గాల నుంచి వేలాదిగా తరలివచ్చిన జనం, కార్యకర్తలతో పట్టణ వీధులన్నీ కిక్కిరిసిపోయాయి.

**కాషాయ సముద్రాన్ని తలపించిన నిర్మల్**

మహా పాదయాత్రను పురస్కరించుకుని నిర్మల్ పట్టణాన్ని బీజేపీ శ్రేణులు సర్వాంగ సుందరంగా అలంకరించాయి. ప్రధాన కూడళ్లు, వీధులు, విద్యుత్ స్తంభాలు అనే తేడా లేకుండా ప్రతి చోటా కాషాయ జెండాలు, తోరణాలు, భారీ కటౌట్లు, ఫ్లెక్సీలతో నింపేశారు. శాంతినగర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ యాత్ర పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సుమారు రెండు కిలోమీటర్ల మేర సాగింది. కార్యకర్తలు చేత బూనిన కాషాయ జెండాల రెపరెపలు, 'భారత్ మాతా కీ జై', 'జై శ్రీరామ్' నినాదాలతో నిర్మల్ నగర వీధులు మార్మోగాయి. దూరం నుంచి చూసే వీక్షకులకు నిర్మల్ ఒక కాషాయ సముద్రంలా గోచరించింది.

**తరలివచ్చిన జాతీయ, రాష్ట్ర స్థాయి దిగ్గజాలు**

ఈ మహా శక్తి ప్రదర్శనకు బీజేపీ జాతీయ, రాష్ట్ర స్థాయి అగ్ర నాయకత్వం భారీగా తరలివచ్చింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ హాజరై పాదయాత్రను ఉత్సాహపరిచారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి రేఖా శర్మ, ఎంపీలు ఈటల రాజేందర్, గెడం నాగేష్‌లతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు ఈ యాత్రలో అడుగులో అడుగేశారు.అంతకుముందు సోన్ మండలం గంజాల్ టోల్ ప్లాజా వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు మోటార్ సైకిల్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు.

**ప్రభుత్వ విధానాలపై గర్జించిన నేతలు**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, సునీల్ బన్సల్, ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలు కాంగ్రెస్ పాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాజ్యాంగ సంస్థలను అగౌరవపరుస్తూ, ఇండీ కూటమి అరాచక రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. ఎస్ఐఆర్ వ్యవహారంలో ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టడమే లక్ష్యంగా ఈ యాత్ర చేపట్టినట్లు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని, ఈ మహా పాదయాత్ర దానికి నాంది అని నేతలు ఉద్ఘాటించారు.



**విజయవంతమైన వ్యూహం.. రెట్టింపైన ఉత్సాహం**

దాదాపు 50 వేల మంది జనసమీకరణ లక్ష్యంతో పక్కా వ్యూహంతో చేపట్టిన ఈ కార్యక్రమం ఊహించిన దానికి మించి విజయవంతం కావడంతో బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నెలకొంది. మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రకు హారతులు పడుతూ మద్దతు తెలిపారు. మొత్తానికి నిర్మల్ చరిత్రలో నిలిచిపోయేలా సాగిన ఈ 'మహా పాదయాత్ర' ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త మైలురాయిగా నిలిచింది.

# పోశమ్మ తల్లికి బోనం.. ఉద్యోగ భద్రత కోసం వేడుకోలు

**22వ రోజుకు చేరిన ఎన్హెచ్ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె**

**78 కేడర్ల ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి**

**ఆరోగ్య శాఖ మంత్రి, ముఖ్యమంత్రి స్పందించి న్యాయం చేయాలి**




నాగర్‌కర్నూల్, మన ప్రజాపక్షం:
ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఎన్నో ఏళ్లుగా అంకితభావంతో సేవలందిస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు తమ ఉద్యోగ భద్రత, భవిష్యత్తు కోసం చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మె శిబిరంలో ఉద్యోగులు భక్తిశ్రద్ధలతో పోశమ్మ తల్లికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 78 కేడర్ల ఉద్యోగులను క్రమబద్ధీకరించేలా ప్రభుత్వానికి సద్బుద్ధి ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా ఎన్హెచ్ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడటమే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల జీవితాలకే భద్రత లేకపోవడం విచారకరమన్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించి ప్రజల ప్రాణాలను కాపాడిన ఎన్హెచ్ఎం ఉద్యోగులు, నేడు తమ కుటుంబాల భవిష్యత్తు కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు.78 కేడర్ల ఉద్యోగుల క్రమబద్ధీకరణే మా ప్రధాన ఎజెండా అని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, నల్లమల ముద్దుబిడ్డ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్హెచ్ఎం ఉద్యోగుల ఆవేదనను అర్థం చేసుకుని తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. 22 రోజులుగా ఎండనకా, వాననకా సమ్మె చేస్తున్న ఉద్యోగుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్చలకు ఆహ్వానించి, 78 కేడర్ల ఉద్యోగుల క్రమబద్ధీకరణకు సానుకూల నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలని కోరారు.ప్రజల ప్రాణాలు కాపాడిన మా సేవలకు గుర్తింపు ఇవ్వండి.. మా కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించండి.. 78 కేడర్ల ఎన్హెచ్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించి న్యాయం చేయండి అని దామగట్ల కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఎం జిల్లా అధ్యక్షుడు డా. బాలకృష్ణ, శ్రీనివాసులు, హైమవతి, డా. జగన్, ప్రవీణ్, భీముడు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




## ఆటలో ఓడినా.. జీవితంలో ఓడిపోలేదు

**బిగ్‌బాస్ నుంచి సూర్యాపేటకు వచ్చిన ఝాన్సీకి అభిమానుల ఘన స్వాగతం**

సూర్యాపేట,మన ప్రజాపక్షం:
బిగ్‌బాస్ కార్యక్రమంలో ఎనిమిది వారాల పాటు కొనసాగి, ఎలిమినేట్ అయిన సింగర్ ఝాన్సీ సూర్యాపేటకు చేరుకోగా పట్టణ ప్రజలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ బిగ్‌బాస్ అగ్నిపరీక్షలో లక్షలాది మందిలో తనను ఎంపిక చేశారంటే అది అభిమానులు తనపై చూపిన ఆదరాభిమానాలేనని అన్నారు. ఎనిమిది వారాల పాటు తనకు మద్దతుగా నిలిచి, ఆదరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.బిగ్‌బాస్ నుంచి ఎలిమినేట్ అయినప్పటికీ జీవితంలో మాత్రం తాను ఓడిపోలేదని, అభిమానుల ప్రేమాభిమానాలే తనకు కొండంత బలమని పేర్కొన్నారు. సూర్యాపేటలో భాను, శ్రీకాంత్ అందించిన మద్దతు, సహకారం ఎంతో ప్రత్యేకమని, వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తన ప్రయాణంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తరుణ్, రమేష్, సైదులు, హేమలతతో పాటు పలువురు అభిమానులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు కుక్కకాటు నివారణపై అవగాహన

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో కుక్కకాటు నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కుక్కకాటు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్సపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కుక్కకాటును ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని హెచ్ఓడీ డాక్టర్ ఎల్. కోదండరాములు సూచించారు.కుక్క కరిచిన వెంటనే గాయాన్ని సబ్బు, నడుస్తున్న నీటితో కనీసం 15 నిమిషాల పాటు శుభ్రం చేయాలి అని తెలిపారు.ఆలస్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్య చికిత్స పొందాలని సూచించారు.విద్యార్థులు కుక్కకాటు నివారణపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మదన్మోహన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పిస్తాం

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

ముధోల్,మన ప్రజాపక్షం:
ముధోల్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో (సీహెచ్‌సీ) వైద్య సేవలను మరింత మెరుగుపరిచి, రోగులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. మంగళవారం ఆయన ముధోల్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆసుపత్రిలోని వివిధ విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది సంఖ్య, ప్రతిరోజూ చికిత్స కోసం వస్తున్న రోగుల వివరాలు, వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రక్త పరీక్షల గది, మందుల పంపిణీ కేంద్రం తదితర విభాగాలను పరిశీలించి, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వైద్య సేవలు, మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఆసుపత్రి భవనం పాతదైనందున అవసరమైన మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఆసుపత్రిలో మార్చురీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఉన్నతాధికారులతో సంప్రదించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.ఈ తనిఖీలో డీసీహెచ్ఎస్ కాశీనాథ్, తహసీల్దార్ శ్రీలత, సర్పంచ్ షబానా బేగం, ఇతర అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి బాలింత మృతి?

**భవాని తల్లి, పిల్లల ఆసుపత్రి ఎదుట మృతదేహంతో ఆందోళన**






అచ్చంపేట,మన ప్రజాపక్షం:
అచ్చంపేట పట్టణంలోని భవాని తల్లి, పిల్లల ఆసుపత్రి ఎదుట ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వైద్యం వికటించడం వల్లే పొలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన బాలింత మృతి చెందిందని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తూ మృతదేహంతో ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు.బాలింత మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించిన కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ నాయకులు, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, బాలింత మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.ఆసుపత్రి ఎదుట ఆందోళన తీవ్రం కావడంతో పోలీసు యంత్రాంగం అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ఆందోళనకారులతో పలుమార్లు చర్చలు జరిపింది. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆందోళనకారులు పేర్కొన్నారు.బాలింత మృతికి గల అసలు కారణాలను అధికారులు విచారించి, వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

## మృతి చెందిన హోంగార్డ్ కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుంది

**పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



నారాయణపేట,మన ప్రజాపక్షం:
నారాయణపేట జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన బాలకృష్ణ కుటుంబానికి జిల్లా పోలీస్ శాఖ అండగా నిలిచింది. పోలీస్ వెల్ఫేర్ నిధి నుంచి మంజూరైన రూ.15,000 పరిహార చెక్కును సోమవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మృతుడి భార్య భవానికి అందజేశారు.కొత్తపల్లి మండలం గోకుల్ నగర్‌కు చెందిన బాలకృష్ణ నారాయణపేట జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డుగా విధులు నిర్వహించారు. ఆయన ఆకస్మిక మరణంతో భార్య భవాని, ముగ్గురు చిన్నారులు కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో బాలకృష్ణ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. విధి నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖకు సేవలందించిన సిబ్బంది కుటుంబాలకు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఆపద సమయంలో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పోలీస్ శాఖ ముందుంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హుల్ హక్, ఆర్ఎస్ఐ శివ శంకర్ పాల్గొన్నారు.

# తురక కాశ ముస్లిం వృత్తిదారులకు ప్రభుత్వ ప్రోత్సాహం

**పాలకుర్తి నియోజకవర్గంలో 22 మంది కార్మికులకు టూల్ కిట్లు, జనరేటర్ల పంపిణీ**

**న్యూస్,**
**నవంబర్ 03 (మహబూబాబాద్):**
తురక కాశ ముస్లిం వృత్తిదారులను ఆర్థికంగా బలోపేతం చేసి, స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వృత్తిదారులకు అండగా నిలుస్తున్నాయి. ఇందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో నిర్వహించిన కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన 22 మంది వృత్తిదారులకు టూల్ కిట్లు, జనరేటర్లను పంపిణీ చేశారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఈ పరికరాలను అందజేశారు. ప్రభుత్వం అందించిన పరికరాలతో వృత్తిదారులు తమ పనులను మరింత సులభంగా నిర్వహించడంతో పాటు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్ మాట్లాడుతూ వృత్తిదారుల ఆర్థిక అభ్యున్నతికి దోహదపడేలా టూల్ కిట్లు, జనరేటర్ల పంపిణీ చేపట్టడం అభినందనీయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్న ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ షరీఫ్, జిల్లా అధ్యక్షుడు జహీర్ ఖాన్, రాష్ట్ర నాయకులు జహంగీర్, షేక్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో అంతర్గత పోరు.. మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య ముదురుతున్న విభేదాలు!

**నిధుల కేటాయింపులు, నామినేటెడ్ పదవులే వివాదాలకు కారణం..**
**సీఎం రేవంత్‌కు సొంత పార్టీ నేతల నుంచే అసమ్మతి స్వరాలు**

**స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు రోజురోజుకూ పెరుగుతున్నాయనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయ లోపం, నామినేటెడ్ పదవుల కేటాయింపులు, అభివృద్ధి నిధులు, కాంట్రాక్టర్ల బిల్లుల విడుదల వంటి అంశాలు నేతల మధ్య విభేదాలకు కారణమవుతున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే జిల్లాలవారీగా వర్గపోరు తెరపైకి రావడం పార్టీ నాయకత్వానికి సవాలుగా మారింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మధ్య విభేదాలు చర్చనీయాంశమయ్యాయి. మంథనిలో గిరిజన మహిళా ప్రతినిధి సస్పెన్షన్ వ్యవహారంపై ఎంపీ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. మరోవైపు మంచిర్యాల జిల్లాలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వర్గాల మధ్య విభేదాలు కొనసాగుతున్నట్లు కథనం పేర్కొంది. ఫ్లెక్సీల వివాదం ఇరు వర్గాల అనుచరుల మధ్య ఘర్షణలకు దారితీసినట్లు




తెలిపింది.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మధ్య నిధుల కేటాయింపుల అంశం వివాదానికి కారణమైంది. తన నియోజకవర్గానికి తగినన్ని నిధులు రావడం లేదని రాజగోపాల్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మధ్య కూడా విభేదాలు ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తన నియోజకవర్గానికి అభివృద్ధి నిధులు, పెండింగ్ బిల్లులు విడుదల చేయడం లేదంటూ ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేయకపోతే ప్రజలతో కలిసి నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందిస్తూ, పార్టీ క్రమశిక్షణా కమిటీ దృష్టికి ఈ వ్యవహారాన్ని తీసుకెళ్తామని పేర్కొన్నట్లు కథనం వెల్లడించింది. మరోవైపు డిండి ప్రాజెక్టుకు నీటి తరలింపు అంశంపై మంత్రి జూపల్లి కృష్ణారావు అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం.మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించే అంశం, సీనియర్ నేత జి. చిన్నారెడ్డి పదవికి సంబంధించిన పరిణామాలు కూడా పార్టీలో చర్చకు దారితీశాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి వ్యవహారశైలిపై పాత కాంగ్రెస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు కథనం పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదులు అందుతున్నట్లు తెలుస్తోంది. అసమ్మతి నేతలపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటారా? లేక చర్చల ద్వారా విభేదాలను పరిష్కరిస్తారా? అన్నది ఇప్పుడు కాంగ్రెస్ నాయకత్వం ముందున్న ప్రశ్న.

# రూ.600తో 1,000 కిలోమీటర్ల ప్రయాణం.. ఈవీ ఛార్జింగ్‌పై గడ్కరీ కీలక ప్రతిపాదన!

**రాత్రి యూనిట్ విద్యుత్‌కు రూ.3, పగలు రూ.5 చార్జీ విధించాలని సూచన..**
**హైడ్రోజన్ వాహనాల కోసం 10 కారిడార్ల ఏర్పాటుకు సన్నాహాలు**

**నవంబర్ 03,న్యూస్:**
దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచే దిశగా కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రతిపాదన చేశారు. రాత్రి వేళల్లో ఈవీ ఛార్జింగ్‌కు యూనిట్ విద్యుత్‌కు రూ.3, పగటిపూట రూ.5 చొప్పున టారిఫ్ నిర్ణయించాలని మహారాష్ట్ర ప్రభుత్వానికి సూచించినట్లు వెల్లడించారు. న్యూఢిల్లీలో జరిగిన కేపీఎంజీ ఎన్‌రిచ్-2026 సదస్సులో ఆయన ఈ ప్రతిపాదనను వివరించారు.రాత్రి వేళ యూనిట్‌కు రూ.3 చొప్పున ఛార్జింగ్ చేస్తే, సగటున కిలోవాట్ విద్యుత్‌తో 5 కిలోమీటర్లు ప్రయాణించే ఎలక్ట్రిక్ కారుకు 1,000 కిలోమీటర్ల దూరానికి 200 యూనిట్లు అవసరమవుతాయని గడ్కరీ వివరించారు. ఈ లెక్కన మొత్తం ఖర్చు రూ.600 మాత్రమే అవుతుందని తెలిపారు. అదే 15 కిలోమీటర్ల మైలేజీ ఇచ్చే పెట్రోల్ కారుకు 1,000 కిలోమీటర్ల ప్రయాణానికి సుమారు రూ.7,414, డీజిల్ కారుకు రూ.6,522 వరకు ఖర్చవుతుందని ఉదాహరణగా పేర్కొన్నారు. అయితే ఇవి ఆయన వివరించిన అంచనా లెక్కలు మాత్రమే; వాహనం, విద్యుత్ వినియోగం, ఇంధన ధరలను బట్టి ఖర్చులు మారుతాయి.ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు బయో ఇంధనాల వినియోగానికీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని గడ్కరీ తెలిపారు. 100 శాతం బయో ఇథనాల్‌తో నడిచే టయోటా ఇన్నోవా కారు ఈ నెలలో మార్కెట్లోకి రానుందని వెల్లడించారు. ఈ వాహనం నిర్వహణ ఖర్చు పెట్రోల్ లీటరుకు రూ.25 ఖర్చైనంత తక్కువగా ఉంటుందని తన అనుభవాన్ని వివరించారు.



మొక్కజొన్న, చెరకు రసం, వెదురు, వ్యవసాయ ఉత్పత్తుల నుంచి ఇథనాల్ తయారీని ప్రోత్సహించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు.ఈవీ బ్యాటరీల ధరలు తగ్గుతున్నాయని, దేశంలో విద్యుత్ బస్సుల తయారీ కూడా పెరుగుతోందని మంత్రి చెప్పారు. మరో నాలుగు నెలల్లో దేశవ్యాప్తంగా 10 హైడ్రోజన్ కారిడార్లు, ప్రత్యేక ఫిల్లింగ్ స్టేషన్లను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ వ్యర్థాలు, మున్సిపల్ చెత్తను ఇంధనంగా, రహదారుల నిర్మాణానికి ఉపయోగించే కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక ప్రయోజనాలు సాధించవచ్చని వివరించారు.

# మంత్రి నితిన్ గడ్కరీతో భువనగిరి ఎంపీ చామల భేటీ

**తెలంగాణ రహదారుల విస్తరణకు కేంద్రానికి ప్రతిపాదనలు**

**న్యూస్, నవంబర్ 03,**
**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణలో వేగంగా పెరుగుతున్న పారిశ్రామిక అవసరాలు, రవాణా సౌకర్యాల విస్తరణను దృష్టిలో ఉంచుకుని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భువనగిరి ఎంపీ, టీపీసీసీ మీడియా చైర్మన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక రహదారి ప్రతిపాదనలపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించి వినతిపత్రం అందజేశారు.రెండు మార్గాలకు జాతీయ రహదారి హోదా: రాష్ట్రంలోని ముఖ్య పట్టణాలు, పారిశ్రామిక క్లస్టర్లను కలిపే రెండు ప్రధాన మార్గాలకు వెంటనే జాతీయ రహదారి హోదా కల్పించాలని ఎంపీ కోరారు.
సంగారెడ్డి – నర్సాపూర్ – తూప్రాన్ – గజ్వేల్ – జగదేవ్‌పూర్ – భువనగిరి – చౌటుప్పల్
చౌటుప్పల్ – ఆమనగల్ – షాద్‌నగర్ – సంగారెడ్డి
**రూ.45,000 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లు:**
హైదరాబాద్ నగర పరిధిలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి, శివారు ప్రాంతాల అనుసంధానానికి మెట్రో



కారిడార్ వెంబడి 10 నూతన గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. సుమారు రూ,45,000 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టు ద్వారా ప్రస్తుత ఔటర్ రింగ్ రోడ్ మరియు భవిష్యత్ రీజినల్ రింగ్ రోడ్ మధ్య కనెక్టివిటీ భారీగా మెరుగుపడుతుందని వివరించారు.
**మార్గదర్శకాలు రాగానే పరిశీలిస్తాం: నితిన్ గడ్కరీ**
ఎంపీ సమర్పించిన ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి



సానుకూలంగా స్పందించారు. కొత్త జాతీయ రహదారుల నిబంధనలు, విధివిధానాలు ప్రస్తుతం సంప్రదింపుల దశలో ఉన్నాయని, అవి ఖరారైన వెంటనే ఈ ప్రతిపాదనలను పరిశీలించి తదుపరి చర్యలు చేపడతామని గడ్కరీ హామీ ఇచ్చారు.తెలంగాణ మౌలిక వసతుల కల్పనలో కేంద్రం వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని, ఈ ప్రాజెక్టులు ఆచరణలోకి వచ్చే వరకు తన వంతు ప్రయత్నాలు కొనసాగిస్తానని భేటీ అనంతరం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# సంగారెడ్డి జిల్లాలో ఏసీబీకి చిక్కిన వ్యవసాయ అధికారి



సంగారెడ్డి, మన ప్రజాపక్షం:
రూ.20 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు సదాశివపేట మండల వ్యవసాయ అధికారి జి. రమేష్. అయితే ఎరువుల దుకాణం లైసెన్స్ వ్యవహారంలో రూ.30 వేల లంచం డిమాండ్ చేసిన అధికారి గత నెల అక్టోబర్ 19న ఇప్పటికే రూ.10 వేలు తీసుకున్నట్టు తెలిసింది. మిగిలిన రూ.20 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి పట్టుకున్నారు.ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు.లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని రసాయన పరీక్షలు నిర్వహించిన అధికారులు వ్యవసాయ అధికారి రమేష్‌ను అదుపులోకి తీసుకున్నారు.తదుపరి విచారణ నిమిత్తం హైదరాబాద్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్టు అధికారులు తెలిపారు.



# ప్రభుత్వ బడుల్లో చదివే ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

నిర్మల్,మన ప్రజాపక్షం:
ప్రభుత్వ బడుల్లో చదివే ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు నిరంతరం ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ముధోల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల ఆవరణను పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన భవంతిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దాని స్థానంలో నూతన అదనపు తరగతుల నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. పాఠశాలకు సంబంధించి విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఐదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలన్నారు. వారి స్నేహితులెవరైనా బడికి రానట్లయితే, వారిని కూడా తీసుకొని రావాలన్నారు. వారితో లెక్కలు సులభంగా అర్థమయ్యేలా మెలకువలను నేర్పి, కొన్ని లెక్కలు చేయించారు. ఇంగ్లీష్ పదాలను వ్యతిరేక క్రమంలో చదివించారు. విద్యార్థుల ప్రతిభను కలెక్టర్ మెచ్చుకున్నారు. పలువురు విద్యార్థులకు పెన్నులను బహుమతులుగా ఇచ్చారు. వారిని అభినందించారు.ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల ప్రతిభపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పేర్కొన్నారు.ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ శ్రీలత, ఎంపిడివో లవకుమార్, డిఎల్పిఓ లక్ష్మణ్, సర్పంచ్ షబానా బేగం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# నల్ల బ్యాడ్జీలు ధరించి ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
మణుగూరు డిపో మహిళా కండక్టర్ ప్రవళిక మృతిపై నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ ఉద్యోగులు నిరసన తెలిపారు.ప్రవళికపై జరిగిన దాడిని తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ తీవ్రంగా ఖండించింది.నవంబర్ 4న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు ఉద్యోగులు.ప్రవళికకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేసారు. ప్రవళిక అమర్ హై అంటూ నివాళులు అర్పించారు.టికెట్ ఛార్జీ, చిల్లర విషయంలో ప్రయాణికురాలితో జరిగిన వివాదమే ఘటనకు కారణం అని అన్నారు.బస్సు నుంచి కిందకు తోసివేయడంతో వెనుక చక్రాల కింద పడి తీవ్రంగా గాయపడిన ప్రవళిక పది రోజుల పాటు మృత్యువుతో పోరాడుతూ చికిత్స పొందిన 24 ఏళ్ల ప్రవళిక మృతి చెందినట్లు తెలిపారు.విధి నిర్వహణలో మహిళా ఉద్యోగి ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు యూనియన్ నాయకులు.ప్రవళిక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆర్టీసీ ఉద్యోగులు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రయాణికులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఆర్టీసీ ఉద్యోగుల భద్రతకు ప్రభుత్వం, సంస్థ యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపోలో ఐక్యంగా నిరసన కార్యక్రమంలో నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.సోదరి ప్రవళికకు ఘన నివాళులు అర్పించారు తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ డిపో కమిటీ ఆధ్వర్యంలో. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ ఉద్యోగులు, ఆర్టీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పట్టణాలే దేశ ఆర్థిక ప్రగతికి చోదక శక్తులు.. అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దాలి: మోదీ

**రూ.లక్ష కోట్లతో పట్టణ సవాళ్ల నిధి.. మెట్రో విస్తరణతో 26 నగరాలకు రవాణా సౌకర్యాలు**

**న్యూస్, నవంబర్ 03,**
**సెంట్రల్ డెస్క్:**
దేశవ్యాప్తంగా ఉన్న చిన్న పట్టణాలను ఆర్థికాభివృద్ధికి కీలక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పట్టణాలు కేవలం నివాస ప్రాంతాలకే పరిమితం కాకుండా దేశ ఆర్థిక కార్యకలాపాలకు ప్రధాన వేదికలుగా ఎదగాలని ఆకాంక్షించారు. మంగళవారం మహారాష్ట్రలోని పుణెలో రూ.21,800 కోట్లతో చేపట్టిన మెట్రో ప్రాజెక్టు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణపై మాట్లాడారు.చిన్న పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని మోదీ తెలిపారు. ఈ ఏడాది ఆమోదించిన పట్టణ సవాళ్ల నిధి కోసం రూ.లక్ష కోట్లు



కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. పట్టణాల్లో పెట్టుబడులను ఆకర్షించడం, స్థానిక సంస్థలు, ప్రైవేటు రంగం భాగస్వామ్యంతో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ఈ నిధి లక్ష్యమని వివరించారు.పుణె మెట్రో విస్తరణతో నగరంలోని పాత, కొత్త ప్రాంతాల మధ్య రవాణా అనుసంధానం మెరుగుపడుతుందని ప్రధాని పేర్కొన్నారు. హింజేవాడి ఐటీ కేంద్రాన్ని శివాజీనగర్‌తో అనుసంధానించే మెట్రో మార్గం ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికులకు ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. ఐటీ, వాహన తయారీ, ఔషధ పరిశ్రమలు, పరిశోధన, నూతన సంస్థల రంగాల్లో పుణె సాధిస్తున్న పురోగతి నగర ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తోందన్నారు.2014లో దేశవ్యాప్తంగా 248 కిలోమీటర్ల మేర మాత్రమే ఉన్న మెట్రో మార్గాలు ప్రస్తుతం దాదాపు 1,200 కిలోమీటర్లకు విస్తరించాయని మోదీ తెలిపారు. అప్పట్లో ఐదు నగరాలకే పరిమితమైన మెట్రో సేవలు ప్రస్తుతం 26 నగరాలకు చేరాయని వెల్లడించారు. ప్రతిరోజూ కోటి మందికి పైగా ప్రయాణికులు మెట్రో సేవలను వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణంలో పట్టణాలు కీలక పాత్ర పోషించాలని, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# గ్రీన్ ఎనర్జీకి పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం: ఎంపీ చామల

**పరిశ్రమల పెట్టుబడులకు విద్యుత్ కీలకం.. గత ప్రభుత్వ విద్యుత్ విధానాలపై ఎంపీ విమర్శలు**

**న్యూస్, నవంబర్ 03,**
**స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో పెరుగుతున్న విద్యుత్ వినియోగం రాష్ట్ర అభివృద్ధికి, పారిశ్రామిక పెట్టుబడుల విస్తరణకు సంకేతమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. అక్టోబర్ 16న రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 20 వేల మెగావాట్లకు చేరడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. విద్యుత్ నియంత్రణ మండలి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగం ఆర్థిక భారాన్ని ఎదుర్కొందని చామల విమర్శించారు. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం, సాంకేతికత ఎంపికపై ప్రశ్నలు లేవనెత్తారు. సబ్‌క్రిటికల్ సాంకేతికత వినియోగం వల్ల ఉత్పత్తి వ్యయం పెరిగిందని, యాదాద్రి




ప్లాంట్‌కు ప్రాంత ఎంపిక కూడా సరిగా జరగలేదని అభిప్రాయపడ్డారు. అవసరమైన నాణ్యత కలిగిన బొగ్గును విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని, దీనివల్ల విద్యుత్ ఉత్పత్తి ఖర్చులు మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కోయగూడెం, సత్తుపల్లి బొగ్గు బ్లాకులను గత ప్రభుత్వం ప్రైవేటీకరించిందని ఆరోపించారు.ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు పర్యావరణహిత హరిత ఇంధన వనరులను ప్రోత్సహించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చామల తెలిపారు. విద్యుత్, నీటి సదుపాయాలు మెరుగ్గా ఉంటేనే పరిశ్రమలు రాష్ట్రానికి వస్తాయని, పెట్టుబడులు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాలపై ప్రతిపక్షాలు నిర్మాణాత్మక సూచనలు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

# పాకిస్థాన్ సైన్యం మాస్టర్ ప్లాన్.. అమెరికా అండతో.. భారత్ కు బిగ్ అలర్ట్..!

**సీపీఈసీ ప్రాజెక్టును దెబ్బతీస్తున్నారంటూ పాక్ ప్రతిపక్ష నేత ఆరోపణలు..**
**అసిమ్ మునీర్‌పై మౌలానా ఫజల్ ఉర్ రెహ్మాన్ విమర్శలు**

**న్యూస్, నవంబర్ 03:**
పాకిస్థాన్ తన విదేశాంగ, సైనిక వ్యూహాల్లో మార్పులు చేస్తోందా? దశాబ్దాలుగా చైనాతో కొనసాగుతున్న సన్నిహిత సంబంధాలను పక్కనపెట్టి అమెరికాకు దగ్గరవుతోందా? అనే చర్చ తాజాగా పాకిస్థాన్ రాజకీయ వర్గాల్లో మొదలైంది. పాకిస్థాన్ సైన్యం చైనా–పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపీఈసీ) ప్రాజెక్టును నిర్వీర్యం చేస్తూ అమెరికాతో సంబంధాలను బలోపేతం చేసుకుంటోందని ఆ దేశ ప్రతిపక్ష నేత, జమియత్ ఉలేమా–ఎ–ఇస్లాం అధినేత మౌలానా ఫజల్ ఉర్ రెహ్మాన్ ఆరోపించారు.పాకిస్థాన్ ఫీల్డ్ మార్షల్ అసిమ్



మునీర్ నాయకత్వంలో సైన్యం అమెరికాకు ప్రాధాన్యం ఇస్తోందని ఫజల్ ఉర్ రెహ్మాన్ విమర్శించారు. గతంలో చైనాకు ఇచ్చిన ప్రాధాన్యాన్ని ఇప్పుడు అమెరికాకు ఇస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. పాకిస్థాన్ చర్యలతో చైనాకు ఆ దేశంపై నమ్మకం తగ్గుతోందని, ఇదే పరిస్థితి కొనసాగితే చైనాతో పాటు ఇతర దేశాలు కూడా పాకిస్థాన్‌లో పెట్టుబడులు పెట్టేందుకు వెనుకడుగు వేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.చైనా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సీపీఈసీ ప్రాజెక్టులో భాగంగా పాకిస్థాన్‌లోని గ్వాదర్ పోర్టును చైనాలోని జిన్‌జియాంగ్ ప్రాంతంతో రోడ్డు, రైలు మార్గాలు, ఇంధన ప్రాజెక్టుల ద్వారా అనుసంధానిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ఇరు దేశాల ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. అయితే పాకిస్థాన్‌లోని అపారమైన ఖనిజ సంపదను ప్రజల ప్రయోజనాల కోసం కాకుండా విదేశీ ప్రయోజనాలకు వినియోగిస్తున్నారని కూడా ఫజల్ ఉర్ రెహ్మాన్ ఆరోపించారు. అరుదైన ఖనిజ నిల్వలపై అమెరికా ఆసక్తి చూపుతోందన్న కథనాల నేపథ్యంలో పాకిస్థాన్–అమెరికా సంబంధాల్లో వస్తున్న మార్పులను భారత్ నిశితంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# అమరుల ఆశయాలను కొనసాగిద్దాం

## : పిఓడబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి

**మేడికుంటపల్లిలో ఘనంగా అమరుల వర్ధంతి సభ**
**నవంబర్ 17న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలి**

**న్యూస్, నవంబర్ 03,**
**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కారం, దోపిడీ పీడనల విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పిఓడబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మేడికుంటపల్లి గ్రామంలో సీపీఐ (ఎంఎల్) ఎన్‌డీఆర్ ఆధ్వర్యంలో కే. విజయ అధ్యక్షతన అమరుల వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు జి. స్వామి జెండా ఆవిష్కరించారు. అనంతరం హాజరైన నాయకులు, కార్యకర్తలు రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పంగ వరలక్ష్మి మాట్లాడుతూ.. పీడిత ప్రజల హక్కుల సాధన కోసం, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు విప్లవోద్యమాల్లో పోరాడి అసువులు బాసిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 17వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న అమరుల వర్ధంతి సభకు ప్రజలు, ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు పంగ




అంజయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పంగ రవి, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జన్నె మల్లేష్, జిల్లా కార్యదర్శి వస్పరి బాల మల్లేష్, జిల్లా కోశాధికారి కొత్తపేట చంద్రయ్య, పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు జి. అంజమ్మ, ప్రజాసంఘాల నాయకులు ఆర్. వానర్సయ్య, ఆర్. బాలమ్మ, కె. శ్రీనిధి, జే. సత్తిరెడ్డి, బి. బుచ్చిరెడ్డి, కే. సుగుణ, పి. పిచ్చిరెడ్డి, ఆర్. సిద్ధి నరసింహారెడ్డి, బి. సదానందం తదితరులు పాల్గొన్నారు.



# మా ఉపాధికి భరోసా కల్పించండి.. ప్రైవేటీకరణను నిలిపివేయండి!

**ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 200 ఆటోలతో స్వచ్ఛ ఆటో కార్మికుల భారీ ర్యాలీ**

**న్యూస్, నవంబర్ 03 (రామచంద్రపురం):**
ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పటాన్‌చెరు సర్కిల్-46 పరిధిలో స్వచ్ఛ ఆటో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. సుమారు 200 ఆటోలతో ర్యాలీ చేపట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. తమ జీవనోపాధికి ముప్పు కలిగించే విధానాలను వెంటనే నిలిపివేసి, ఉపాధికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.పటాన్‌చెరు స్వచ్ఛ ఆటో యూనియన్ అధ్యక్షుడు సంజీవన్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో కార్మికులు తమ హక్కులను కాపాడాలని నినాదాలు చేశారు. ప్రైవేటీకరణ వల్ల ఏళ్లుగా ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులు, భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, వారి ప్రయోజనాలను పక్కనపెట్టి నిర్ణయాలు తీసుకోవడం సరికాదని నాయకులు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పటాన్‌చెరు డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ స్వచ్ఛ ఆటో టిప్పర్ గౌరవ అధ్యక్షుడు వి.వి.రావు, తెలంగాణ స్టేట్ స్వచ్ఛ ఆటో టిప్పర్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఎత్తరి గోపి, సీఎంసీ చైర్మన్ మిట్ట సత్యారెడ్డి, అల్వాల్ అధ్యక్షుడు అల్వాల్ శీను హాజరయ్యారు.



# డీఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడిగా బానోతు సాయి నియామకం

**నియామక పత్రం అందజేసిన రాష్ట్ర, జిల్లా నాయకులు**
**విద్యార్థుల హక్కుల పరిరక్షణకు సంఘాన్ని మరింత బలోపేతం చేస్తాం**

**న్యూస్, నవంబర్ 03 (మహబూబాబాద్):**
భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డీఎస్ఎఫ్ఐ) మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడిగా బానోతు సాయిని నియమించినట్లు రాష్ట్ర కార్యదర్శి కేలోతు సాయికుమార్ తెలిపారు. పట్టణ స్థాయిలో విద్యార్థి సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బానోతు సాయికి రాష్ట్ర కార్యదర్శి కేలోతు సాయికుమార్, జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ నాయక్, గుగులోతు శివవర్మ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ, విద్యారంగంలో అసమానతలను రూపుమాపేందుకు డీఎస్ఎఫ్ఐ కృషి చేస్తోందని తెలిపారు. సంస్థ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ విద్యార్థులను ఐక్యం చేసి వారి హక్కుల సాధనకు బానోతు సాయి కృషి చేయాలని ఆకాంక్షించారు.పట్టణ పరిధిలో కమిటీలను విస్తరించి విద్యార్థులను సంఘటితం చేయాలని, ఫీజుల సమస్యలు, ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా సౌకర్యాల కల్పన వంటి సమస్యలపై ముందుండి పోరాడాలని సూచించారు. విద్యార్థుల గొంతుకగా నిలుస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేసి భవిష్యత్తులో ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# జోనల్ కమీషనర్ ని కలిసిన డివిజన్ బీజేపీ నాయకులు

**విద్యుత్ స్థంబాలు, వీధి దీపాలు, కమ్యూనిటీ భవనాల నిర్మాణాల పై వినతి**

**నవంబర్ 03,**
**మల్కాజ్గిరి,**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ ని కలిసిన బోయినపల్లి సర్కిల్ 3 బీజేపీ నాయకులు. ఓల్డ్ బోయినిపల్లి డివిజన్స్ సంబంధించిన అభివృద్ధి పనులలో భాగంగా హనుమాన్ నగర్ లో నూతన విద్యుత్ స్థంబాలు, దీపాలు మరియు పి వి ఎంక్లేవ్, గంగపుత్ర సంఘం లలో నూతన కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని కోరడం జరిగింది అలాగే విద్యుత్ విభాగం అధికారులు డి.ఈ సోమేష్ కుమార్ ని, ఏ.డి హాక్ ని కలిసి విద్యుత్ మీటర్లు కేటాయింపు గురించి నిబంధనలు సడలించి బస్తీల విషయంలో మానవత దృక్పథంతో చూడాలని మీటర్ల ఏర్పాటు పై ప్రజలను పేదలను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగుల తిరుపతి, రవికుమార్, అశోక్, రాజు, బాలరాజు,మల్లేష్, రవి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# రష్మిక హిందీ యాసపై విమర్శలు.. అండగా నిలిచిన బాలీవుడ్ నటి





బాలీవుడ్‌లో పనిచేసే దక్షిణాది నటీనటులు వారి హిందీ యాస (యాక్సెంట్) కారణంగా తరచుగా విమర్శలు, ట్రోలింగ్ ఎదుర్కోవడంపై యువ నటి కషికా కపూర్ స్పందించారు. నటులను వారి నటన ఆధారంగా చూడాలని, భాష లేదా యాస ఎప్పటికీ అడ్డంకి కాకూడదని ఆమె అభిప్రాయపడ్డారు. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.“హిందీ చిత్రాల్లో పనిచేసే దక్షిణాది నటుల యాసపై విమర్శలు వస్తుంటాయి, దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?” అని అడగగా, కషికా బదులిస్తూ.. “ఇలా జరగడం చూస్తూనే ఉన్నాం. కానీ ఒక నటుడిని/నటిని అంతిమంగా నటన ఆధారంగానే గుర్తించాలి. భాష అనేది ఎప్పటికీ అవరోధం కాకూడదు. ఇది తెలుగు చిత్ర పరిశ్రమ, ఇది హిందీ చిత్ర పరిశ్రమ అని మనం విడదీయకూడదు” అని స్పష్టం చేశారు.గతంలో ‘కాఫీ విత్ కరణ్’ షోలో నటి రష్మిక మందన్న కూడా తన కెరీర్‌లో యాస విషయంలో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని వెల్లడించిన సంగతి తెలిసిందే. దక్షిణాదికి చెందిన దానిని కావడం వల్ల తన హిందీ యాస సహజంగానే అలా వస్తుందని, అయినా ఆ విమర్శలకు భయపడి తాను వేర్వేరు భాషల్లో పనిచేయడం ఆపనని ఆమె తెలిపారు.ఈ నేపథ్యంలో రష్మిక ఉదాహరణను ప్రస్తావిస్తూ కషికా మాట్లాడారు. “ఉదాహరణకు రష్మిక మందన్నను తీసుకోండి. ఆమె ఒక అద్భుతమైన నటి, పెర్ఫార్మర్. ఆమెను యాస లేదా భాష ఆధారంగా జడ్జ్ చేయడం సరైంది కాదు. అది ఆమె గుర్తింపులో ఒక భాగం. ఆమె మూలాలు అక్కడివి. ‘యానిమల్’ లాంటి భారీ చిత్రాల్లో నటించి గొప్ప పనితీరు కనబరిచారు. నటులను వారి యాసను బట్టి కాకుండా, వారి ప్రతిభను చూసి అభినందించాలి” అని కషికా కపూర్ తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు.

# SPORTS



## రాజకుమారికి కాంస్యం

**డకార్ (సెనెగల్):**
యూత్ ఒలింపిక్స్‌లో ఉషు క్రీడాకారిణి రాజకుమారి లాన్‌చెన్‌బి చాను భారత్‌కు మరో కాంస్యం అందించింది. మంగళవారం జరిగిన మహిళల చెంగ్‌క్వాన్ కంబైన్డ్ ఈవెంట్ ఫైనల్లో రాజకుమారి మొత్తం 18.039 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. గన్‌షులో 8.723 స్కోరు చేసిన చాను.. చెంగ్‌క్వాన్‌లో 9.316 పాయింట్లు సాధించింది.




## 50 మీ. పిస్టల్‌లో భారత్‌కు స్వర్ణం

**దోహా:**
ఐఎ స్ఎస్ఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో మంగళవారం భారత్‌కు ఓ స్వర్ణం, మరో రజతం లభించాయి. 50 మీటర్ల పిస్టల్ ఫైనల్లో రవీందర్ సింగ్, సౌరభ్ చౌదరి, అమన్‌ప్రీత్ త్రయం 1659 పాయింట్లతో పసిడి గెలిచింది. చైనా రజతం, దక్షిణ కొరియా కాంస్యం సాధించాయి. కాగా, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్లో ఎలవేనిల్ వలవరిన్, సోనం ఉత్తమ్, శాంభవిలతో కూడిన మహిళల జట్టు 1894.4 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి రజతం దక్కించుకుంది.

## జైస్వాల్, యశ్ శతకాలు

**క్రైస్ట్‌చర్చ్:**
యశస్వి జైస్వాల్ (162 బంతుల్లో 15 ఫోర్లు, 5 సిక్స్‌లతో 155 నాటౌట్), యశ్ రాథోడ్ (101 నాటౌట్) శతకాలతో చెలరేగడంతో న్యూజిలాండ్-ఎతో రెండో అనధికార టెస్ట్‌ను భారత్-ఎ డ్రాగా ముగించింది. ఆటకు చివరి రోజైన మంగళవారం ఓవర్‌నైట్ స్కోరు 32/0తో రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన భారత్-ఎ 2 వికెట్లకు 282 పరుగులు చేసింది. ఫలితం వచ్చే అవకాశాలు లేకపోవడంతో ఇరుజట్ల కెప్టెన్లూ డ్రాకు అంగీకరించారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్-ఎ 346, న్యూజిలాండ్-ఎ 424 పరుగులు చేశాయి. మూడో, ఆఖరి అనధికార టెస్ట్ శనివారం నుంచి జరగనుంది.

## టీమిండియాకు గుడ్ న్యూస్..
## ఫిట్‌నెస్ నిరూపించుకుని న్యూజిలాండ్ బయల్దేరిన ప్రసిద్ధ్ కృష్ణ




భారత క్రికెట్ జట్టుకు శుభవార్త. కొంతకాలంగా తొడ కండరాల గాయంతో జట్టుకు దూరమైన ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ పూర్తిగా కోలుకున్నాడు. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్ నిరూపించుకున్న అతను.. న్యూజిలాండ్ పర్యటనకు బయల్దేరాడు. ప్రస్తుతం ఫాస్ట్ బౌలర్ల కొరతతో ఇబ్బంది పడుతున్న టీమిండియాకు అతని పునరాగమనం పెద్ద ఊరటనిచ్చే అంశం.ఐఏఎన్ఎస్ కథనం ప్రకారం.. నవంబర్ 1, 2 తేదీల్లో ప్రసిద్ధ్ కృష్ణకు మ్యాచ్ సిమ్యులేషన్ సెషన్లు నిర్వహించారు. అందులో అతని ఫిట్‌నెస్‌పై సంతృప్తి వ్యక్తం చేసిన బీసీసీఐ వైద్య బృందం, పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో అతను వెంటనే న్యూజిలాండ్‌కు పయనమయ్యాడు. అక్కడ ఇండియా-ఎ జట్టుతో కలిసి, నవంబర్ 7 నుంచి న్యూజిలాండ్-ఎ జట్టుతో జరగనున్న మూడో రెడ్-బాల్ మ్యాచ్‌లో బరిలోకి దిగనున్నాడు.సెప్టెంబర్ 30న వెస్టిండీస్‌తో జరిగిన రెండో వన్డేలో ప్రసిద్ధ్ గాయపడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న భారత జట్టు బౌలింగ్ సమస్యలతో సతమతమవుతోంది. సీనియర్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు వన్డే సిరీస్‌కు విశ్రాంతినిచ్చారు. మరోవైపు, హర్షిత్ రాణా గాయంతో సిరీస్ మొత్తానికీ దూరమయ్యాడు. మహమ్మద్ సిరాజ్ కూడా తొలి మూడు వన్డేల అనంతరం టెస్టులకు సిద్ధమయ్యేందుకు జట్టును వీడనున్నాడు. ఈ నేపథ్యంలో ప్రసిద్ధ్ రాక జట్టుకు ఎంతో కీలకంగా మారింది.టెస్ట్ సిరీస్‌కు ముందు ఇండియా-ఎ తరపున ఆడటం ద్వారా న్యూజిలాండ్ పిచ్‌లు, అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు ప్రసిద్ధ్ కు ఇది చక్కటి అవకాశం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ రేసులో నిలవాలంటే భారత్‌కు ఈ టెస్ట్ సిరీస్ ఎంతో ముఖ్యం. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో ఉంది.టీమిండియా, న్యూజిలాండ్ జట్ల మధ్య రెండు టెస్టుల సిరీస్ నవంబరు 19 నుంచి జరగనుంది.

## కుల్‌దీప్‌కు అవకాశాలివ్వకపోవడం మిస్టరీ..
## టీమ్ మేనేజ్‌మెంట్‌పై మాజీ స్పిన్నర్ అసంతృప్తి

భారత స్టార్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌కు జట్టులో క్రమం తప్పకుండా అవకాశాలు ఇవ్వకపోవడంపై మాజీ స్పిన్నర్ మణీందర్ సింగ్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. అతడికి తగినన్ని అవకాశాలు ఎందుకు రావడం లేదో తనకు ఇప్పటికీ మిస్టరీగానే ఉందన్నాడు. అన్ని ఫార్మాట్లలోనూ రాణించగల సత్తా కుల్‌దీప్‌కు ఉందని, అతడి బౌలింగ్‌లో వైవిధ్యం ఉందని పేర్కొన్నాడు.జట్టు మేనేజ్‌మెంట్‌కు అతడి సామర్థ్యంపై తగినంత నమ్మకం లేదని, అందుకే తరచూ పక్కన పెడుతున్నారని మణీందర్ అభిప్రాయపడ్డాడు. న్యూజిలాండ్‌తో ఇటీవల ముగిసిన టీ20 సిరీస్‌లో భారత్ 3-2తో గెలిచినా కుల్‌దీప్‌కు ఒక్క మ్యాచ్‌లోనూ అవకాశం దక్కలేదు. 124 వన్డేల్లో 201 వికెట్లు తీసిన అతడు.. ప్రస్తుతం భారత జట్టులో ఉన్న బౌలర్లందరి కంటే ఎక్కువ వికెట్లు సాధించాడు.గతంలో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో కుల్‌దీప్‌కు ఐదు మ్యాచ్‌ల్లోనూ అవకాశం ఇచ్చి ఉంటే భారత్ 3-1తో గెలిచేదని తాను భావించానని మణీందర్ చెప్పాడు. అతడిపై తనకు అంతటి నమ్మకం ఉందన్నాడు. గతంలో మురళీ కార్తీక్ కూడా బాగా బౌలింగ్ చేసినా.. కెప్టెన్లు సౌరవ్ గంగూలీ, రాహుల్ ద్రవిడ్ అతడిపై తగినంత విశ్వాసం చూపలేదని గుర్తుచేశాడు.ఇప్పుడు కుల్‌దీప్ విషయంలోనూ అలాంటి పరిస్థితే కనిపిస్తోందని వ్యాఖ్యానించాడు. ప్రపంచ క్రికెట్‌లో ఎడమచేతి మణికట్టు స్పిన్నర్లు అరుదుగా ఉంటారని, అలాంటి బౌలర్‌కు నిరంతరం అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించాలని సూచించాడు.న్యూజిలాండ్‌తో బుధవారం నుంచి ప్రారంభమయ్యే ఐదు వన్డేల సిరీస్‌లోనైనా కుల్‌దీప్‌కు అవకాశం దక్కుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ ఏడాది భారత్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్.. కుల్‌దీప్‌పై ఆధిపత్యం ప్రదర్శించాడు. మూడు మ్యాచ్‌ల్లో కుల్‌దీప్ మూడు వికెట్లే తీశాడు. అయితే న్యూజిలాండ్ పిచ్‌లపై బౌలర్లకు కొంత సహకారం లభించే అవకాశం ఉండటంతో కుల్‌దీప్ తన సామర్థ్యాన్ని నిరూపించుకునేందుకు ఇది మంచి అవకాశమని భావిస్తున్నారు.

